జాతీయ తెలుగు దినపత్రిక

# ప్రజాపాలన

NEWS IS RIGHT

Published from Hyderabad, Vishakhapatnam, Vijayawada*

https://prajapalana.com/epaper.php



ప్రజాపాలన

నిజాయితీ, నిబద్ధతతో జర్నలిస్టుగా పనిచేయాలనుకొంటున్నారా?

మీ ఏరియాలోని ప్రజల సమస్యలను మీ కలం ద్వారా ప్రభుత్వదృష్టికి తీసుకువెళ్లాలి అనుకుంటున్నారా ?ఇంకెందుకు ఆలస్యం మీ ఏరియాకు మీరే రిపోర్టర్... రండి ..ప్రజాపాలన దినపత్రిక మీకు అవకాశం కల్పిస్తుంది

వివరాలకు సంప్రదించండి 8886022523



సంపుటి 6 సంచిక 07 | హైదరాబాద్, నవంబరు 02 బుధవారం 2022 | 8 పేజీలు | వెల : 5.00


## మునుగోడులో...

# ప్రచార ఘట్టానికి తెర

### ప్రచారం చివరి రోజు ఉద్రిక్తత

### టీఆర్ఎస్ శ్రేణులపై రాళ్ల దాడి

### సంయమనం పాటించండి: హరీశ్‌రావు



మునుగోడు, ప్రజాపాలన ప్రతినిధి: మునుగోడు ఉపఎన్నికకు సంబంధించిన ప్రచార ఘట్టం ముగిసింది. ఇవాళ చివరిరోజు కావడంతో ఓటర్లను ఆకట్టుకునేందుకు ప్రధాన పార్టీలన్నీ విస్తృతంగా ప్రచారం చేశాయి. ప్రచారం ముగియడంతో ఈసీ నిబంధనల ప్రకారం ఇతర ప్రాంతాల నుంచి ప్రచారానికి వచ్చిన వారంతా నియోజకవర్గం నుంచి బయటికి వెళ్లిపోయారు. నవంబర్ 3న ఉదయం ఏడు గంటల నుంచి సాయంత్రం ఆరు గంటల వరకు పోలింగ్ జరగనుంది. దీనికి సంబంధించి ఈసీ అన్ని ఏర్పాట్లు చేసిందని రాష్ట్ర ఎన్నికల అధికారి వికాస్ రాజ్ వెల్లడించారు. మునుగోడు బై పోల్ బరిలో మొత్తం 47 మంది అభ్యర్థులున్నారు. టీఆర్ఎస్ నుంచి కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి, కాంగ్రెస్ నుంచి పాల్వాయి స్రవంతి, బీజేపీ నుంచి రాజగోపాల్ రెడ్డి బరిలో ఉన్నారు. నవంబర్ 6న ఫలితాలు వెలువడనున్నాయి. ఎన్నికల నిబంధనల ప్రకారం పోలింగ్ జరిగే 48 గంటలకు ముందు ప్రచారాన్ని నిలిపివేయాల్సి ఉంటుంది. కౌంటింగ్ ముగిశాక ఈసీ కోడ్ ను ఎత్తివేస్తూ ఆదేశాలు జారీ చేస్తుంది. ఆ తరువాత యధావిధిగా సభలు, సమావేశాలు నిర్వహించుకోవచ్చు.

**2లక్షల 41వేల 855 మంది ఓటర్లు**

మునుగోడు పరిధిలో 2లక్షల 41వేల 855 మంది ఓటర్లున్నారు. ఇందులో 50 మంది సర్వీస్ ఓటర్లు, 5 వేల 685 పోస్టల్ బ్యాలెట్ ఓట్లు ఉన్నాయి.పోస్టల్ బ్యాలెట్ ఓట్లలో ఇప్పటివరకు 739 మంది ధరఖాస్తు చేసుకున్నారు. నియోజకవర్గంలో 298 పోలింగ్ కేంద్రాలను ఏర్పాటు చేశారు.

# 2024లో మాదే అధికారం..

### ముగ్గురు పెట్టుబడిదారుల కోసమే మోడీ పాలన



హైదరాబాద్, ప్రజాపాలన ప్రతినిధి: కేంద్రంలో అధికారంలో ఉన్న బీజేపీ, టీఆర్ఎస్ ఒక్కటేనని కాంగ్రెస్ నేత రాహుల్ గాంధీ అన్నారు. ఎన్నికల సమయంలో టీఆర్ఎస్ డ్రామాలు ఆడుతుందని, ఈ విషయాన్ని ప్రజలు గుర్తుంచుకోవాలని విమర్శించారు. ప్రధాని మోడీ లైన్ లోనే సీఎం కేసీఆర్ నడుస్తున్నారని తెలిపారు. పార్లమెంట్ లో బీజేపీ తీసుకొచ్చే ప్రతి బిల్లుకు టీఆర్ఎస్ మద్దతిచ్చిందన్నారు. కాంగ్రెస్ ఏదైనా అంశాన్ని లేవనెత్తితే మాత్రం.. టీఆర్ఎస్ సభ్యులు నినాదాలు చేస్తారన్నారు. 'భారత్ జోడో యాత్ర'లో భాగంగా హైదరాబాద్ లోని నెక్లెస్ రోడ్డులో నిర్వహించిన బహిరంగ సభలో రాహుల్ మాట్లాడారు. కొవిడ్ సమయంలో కేంద్రం తీసుకున్న చర్యల వల్ల ఎంతో మందికి నష్టం వాటిల్లిందన్నారు.

### ప్రభుత్వ ఆస్తులను మోడీ సర్కారు అమ్మేస్తోంది :ఖర్గే



2024లో కేంద్రంలో కాంగ్రెస్ అధికారంలోకి రావడం ఖాయమని పార్టీ జాతీయ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే విశ్వాసం వ్యక్తం చేశారు. రాహుల్, కాంగ్రెస్ నేతృత్వంలో బీజేపీయేతర ప్రభుత్వం ఏర్పాటవుతుందని ధీమా వ్యక్తం చేశారు. 'భారత్ జోడో యాత్ర'లో భాగంగా రాహుల్ గాంధీ హైదరాబాద్ కు చేరుకున్న సందర్భంగా నెక్లెస్ రోడ్డులో ఏర్పాటుచేసిన సభలో ఖర్గే ప్రసంగించారు. తెలంగాణ రాష్ట్రం ఆవిర్భవించడానికి కాంగ్రెస్ పార్టీయే కారణమన్నారు. ఇందుకు సోనియా గాంధీ ఆనాడు సాహసోపేతమైన నిర్ణయం తీసుకున్నారన్నారు.

# జోష్ నింపిన జోడో యాత్ర..

### దారి పొడుగునా జన నీరాజనం



హైదరాబాద్ ప్రజాపాలన ప్రతినిధి:కాంగ్రెస్ యువనేత రాహూల్‌గాంధీ చేపట్టిన భారత్ జోడో యాత్రకు భాగ్యనగరం జన నీరాజనం పట్టింది. దారి పొడుగునా పార్టీ నాయకులు, కార్యకర్తలు, ప్రజలు రాహుల్‌తో కలిసి కదం తొక్కారు. యాత్ర సాగే దారి పొడుగునా జెండాలు, ఫ్లెక్సీలు, భారీ కటౌట్లు ఏర్పాట్లు చేసారు. చేతిలో చేయి వేస్తూ ప్రజలకు అభివాదం చేస్తూ సాగిన జోడో యాత్రకు దారి పొడుగునా నగర ప్రజలు నీరాజనం పట్టారు. ఉదయం శంషాబాద్ నుంచి ప్రారంభమైన యాత్ర ఆరాంఘర్ మీదుగా సాయంత్రం 4.30 గంటలకు చార్మినార్ చేరుకుంది. ప్రసిద్ద పర్యాటక క్షేత్రమైన చార్మినార్‌ను సందర్శించిన అనంతర అక్కడ ఏర్పాటు చేసిన జాతీయ జెండాను ఆవిష్కరించారు. బహదూర్ పురా నుంచి చార్మినార్ వరకు సాగిన యాత్రలో పలువురు కరాటే క్రీడాకారులు పాల్గొని సంఘీభావం తెలిపారు.అనంతరం అఫ్జల్ గంజ్, మొజాంజాహి మార్కెట్, గాంధీభవన్, అసెంబ్ఈ రవీంద్రబారతి, తెలుగుతల్లి ఫ్లైఓవర్, ఎన్టీఆర్ మార్గ్, మీదుగా రాత్రి 7 గంటలకు నెక్లెస్ రోడ్ చేరుకుంది. అక్కడి ఇందిరా గాంధీ విగ్రహం వద్ద పార్టీ ముఖ్యనాయకులు, కార్యకర్తలు, వివిధ వర్గాల ప్రజలతో జరిగిన కార్నర్ మీటింగ్‌లో ఏఐసీసీ అధ్యక్షులు మల్లిఖార్జున ఖర్గేతో కలిసి పాల్గొన్నారు. అనంతరం బోయిన వల్లిలోని గాంధీ ఐడియాలజి సెంటర్‌లో రాత్రి బస చేశారు. రెండవ రోజు బుధవారం ఉదయం 6 గంటలకు తిరిగి యాత్రను మొదలు పెట్టనున్నారు. బోయినవల్లి, బాలానగర్, మూసాపేట, కూకట్ పల్లి, మియాపూర్, బీహెచ్‌ఈఎల్ నుంచి పటాన్ చెరువు వరకు ఈ యాత్ర సాగింది.

### మల్లోజుల మాతృమూర్తి మధురమ్మ ఇకలేరు..



హైదరాబాద్ ప్రజాపాలన ప్రతినిధి:: తెలుగు రాష్ట్రాల ప్రజలకు మల్లోజుల మధురమ్మ పేరు పరిచయం అక్కర్లేదు. మావోయిస్టు పార్టీ అగ్ర నేతలైన కోటేశ్వరరావు, వేణుగోపాలరావులకు జన్మనిచ్చిన మధురమ్మ (100) ఆరోగ్య పరిస్థితి పూర్తిగా విషమించి మంగళవారం సాయంత్రం తుదిశ్వాస విడిచింది. హైదరాబాద్‌లోని ఓ ఆస్పత్రిలో వెంటిలేటర్‌పై చికిత్స పొందుతున్న సమయంలోనే మంగళవారం ఉదయం ఆమె గుండెపోటుకు గురయ్యారు. దీంతో ఆమె పరిస్థితి మరింత విషమించింది. ఈ క్రమంలో ఆమెను హైదరాబాద్ నుంచి పెద్దపల్లికి తీసుకువచ్చారు. పెద్దపల్లిలోని ఆమె నివాసంలో మంగళవారం సాయంత్రం తుది శ్వాస విడిచింది.

### డీఏవీ పాఠశాల అనుమతి పునరుద్ధరణ



హైదరాబాద్ ప్రజాపాలన ప్రతినిధి:: బంజారాహిల్స్‌లోని డీఏవీ పాఠశాల అనుమతిని రాష్ట్ర విద్యాశాఖ పునరుద్ధరించింది. ఈ విద్యా సంవత్సరానికి తాత్కాలిక అనుమతిని విద్యాశాఖ ఇచ్చింది. ఆ పాఠశాలలో చిన్నారిపై లైంగిక దాడి ఘటన చోటు చేసుకోవడంతో ఆ స్కూల్ గుర్తింపును విద్యాశాఖ రద్దు చేసిన సంగతి తెలిసిందే. అయితేవిద్యార్థుల భవిష్యత్తును దృష్టిలో ఉంచుకొని పాఠశాల గుర్తింపు రద్దును వెనక్కి తీసుకోవాలని విద్యాశాఖకు విద్యార్థుల తల్లిదండ్రులు విజ్ఞప్తి చేశారు. పేరెంట్స్ విజ్ఞప్తి మేరకు ఈ విద్యా సంవత్సరానికి పాఠశాలను కొనసాగించవచ్చని విద్యాశాఖ అనుమతి ఇచ్చింది.

# తిరుపతిలో పార్స్ విస్తృత స్థాయి సమావేశం...

### పలు విభాగాలకు వివిధ స్థాయిలో నియామక పత్రాలు

### హాజరైన నేషనల్ కన్వీనర్ కె.శివభాగ్యరావు బహుజన...



తిరుపతి (ప్రజాపాలన ప్రతినిధి ):బహుజన రాజ్యం లక్ష్యంగా ఏర్పాటైన పూలే అంబేడ్కర్ రాజ్యాధికార సమితి.తిరుపతి యూత్ హాస్టల్ లో పార్స్ రాష్ట్ర విస్తృత స్థాయి సమావేశం నిర్వహించింది.ఈ సమావేశానికి తిరుపతి పార్స్ ప్రెసిడెంట్ వెంకట రమణ అధ్యక్షతన స్టేట్ కోఆర్డినేటర్.డాక్టర్.పి.పరమ శివన్ ఆధ్వర్యంలో ఈ సభ జరిగింది.ఈ సమావేశం లో బహుజన రాజ్యాధికార సమితి నేషనల్ ప్రెసిడెంట్ శ్రీజె. బి. రాజు బహుజన ,నేషనల్ కన్వీనర్ కె.శివభాగ్యరావు బహుజన ,ఆంధ్రప్రదేశ్ ఇంచార్జ్ శ్రీమతి గూడూరి.సీతా మహాలక్ష్మి ,స్టేట్ కో ఆర్డినేటర్ నమ్మి అప్పారావు,నరసాపురం మహిళా విభాగం ప్రెసిడెంట్ జె. సత్య సుధామ తదితరులు ప్రసంగించారు .సంస్థ ఉద్దేశ్యాలు,ఆశయాలను వివరించారు. ఈ కార్యక్రమంలో పలు విభాగాలకు వివిధ స్థాయిల్లో నియామక పత్రాలు అంద చేశారు. (మిగతా 2లో..)

### బ్రిడ్జి కూలిన ఘటనపై జో బైడెన్ దిగ్భ్రాంతి



అమెరికా, ప్రజాపాలన ప్రతినిధి: గుజరాత్ మోర్బీ ఘటనలో ఇప్పటివరకూ 141మ-ృత్యువాత పడ్డారు. ఇంకా పలువురి జాడ తెలియాల్సి ఉందని అధికారులు తెలిపారు. ఈ ఘటనపై ఇప్పటికే పలువురు ప్రముఖులు దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. తాజాగా అమెరికా అధ్యక్షుడు జో బైడెన్ ఈ ప్రమాదంపై స్పందించారు. కేబుల్ బ్రిడ్జి దుర్ఘటన చాలా దిగ్భ్రాంతికరమన్న బైడెన్.. ఈ ప్రమాదంలో ఆత్మీయులను కోల్పోయిన కుటుంబాలకు జిల్, తాను ప్రగాఢ సానుభూతి తెలియజేస్తున్నట్టు తెలిపారు. ఈ క్లిష్ట సమయంలో భారతీయులకు అండగా నిలుస్తామని బైడెన్ ట్విట్టర్ వేదికగా స్పష్టం చేశారు. గుజరాత్‌లోని మోర్బీలో జరిగిన ఘోర ప్రమాదంలో చనిపోయిన వారి సంఖ్య 141కి చేరింది. గల్లంతైన వారి కోసం ఇప్పటికే అధికారులు గాలింపు చర్యలు చేపట్టారు. పరిమితికి మించి భారీగా జనం వెళ్లడంతో మచ్చు నదిపై కట్టిన తీగల వంతెన కుప్పకూలిపోయింది. దీంతో వంతెనపై ఉన్న వందలాది మంది సందర్శకులు మచ్చు నదిలో పడిపోయారు. ఈ ఘటనలో ఇప్పటివరకు 9మందిని అరెస్టు చేశారు. వారిపై 304, 308 సెక్షన్ల కింద కేసులు నమోదు చేశారు. "ఒరెవా కంపెనీకి చెందిన ఇద్దరు మేనేజర్లు, ఇద్దరు టికెట్ బుకింగ్ క్లర్క్‌లతోపాటు ఇద్దరు రిపైరింగ్ కాంట్రాక్టర్లను, ముగ్గురు సెక్యూరిటీ సిబ్బందిని అరెస్టు చేశామని ఐజీ అశోక్ కుమార్ యాదవ్ స్పష్టం చేశారు.

# ప్రిన్సిపల్ చెప్పేవన్నీ అబద్ధాలే

### ప్రిన్సిపల్ ఛాంబర్‌కు పోస్టర్ అంటించిన జేఎన్టీయూ విద్యార్థులు




హైదరాబాద్, ప్రజాపాలన ప్రతినిధి:కూకట్‌పల్లి జేఎన్టీయూలో విద్యార్థులు, ప్రిన్సిపల్ మధ్య వివాదం మరింత ముదురుతోంది. ప్రిన్సిపల్ అసత్యాలు మాట్లాడుతున్నారంటూ విద్యార్థులు పోస్టర్ తయారుచేశారు. ప్రిన్సిపల్ జయలక్ష్మీ అన్నీ అబద్ధాలు చెబుతున్నారంటూ... ఆమె ఛాంబర్ డోర్?కు పోస్టర్ అంటించారు. హాస్టల్స్?లో సరైన సౌకర్యాలు లేవంటూ.. గత రెండు రోజులుగా జేఎన్టీయూ క్యాంపస్?లో విద్యార్థులు ఆందోళన చేస్తున్నారు. అయితే విద్యార్థులు కావాలనే ఆందోళన చేస్తున్నారని ప్రిన్సిపల్ ఆరోపించారు. హాస్టల్స్?లో అన్ని సౌకర్యాలు ఉన్నాయని చెప్పుకొచ్చారు. దీంతో వివాదం మరింత ముదిరింది.

**ప్రిన్సిపల్ చెప్పేవన్నీ అబద్ధాలే : విద్యార్థులు**

ప్రిన్సిపల్ కుర్చీలో కూర్చొని అబద్ధాలు ప్రచారం చేయటం సమంజసమేనా అంటూ (మిగతా 2లో..)




# అన్ని శాఖల్లో అవినీతే..



ఆసిఫాబాద్ జిల్లా , నవంబర్ 01 , ప్రజాపాలన, ప్రతినిది: జిల్లాలోని ప్రతి శాఖలో అవినీతి రాజ్యమేలుతుందని విద్యార్థి యువజన సంఘాల నాయకులు ఆరోపించారు. ఈ సందర్భంగా మంగళవారం జిల్లా కేంద్రంలో అఖిలపక్ష విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జిల్లా వ్యాప్తంగా అధికారులు అవినీతి అక్రమాలకు తెర లేపితే అరికట్టాల్సిన జిల్లా కలెక్టర్ చర్యలు తీసుకోకపోవడం దారుణమని, అంతేకాకుండా వారికే వత్తాసు పలకడం విడ్డూరంగా ఉందన్నారు. ఉరుము ఉరిమి మంగళం మీద పడ్డట్టు, పెద్దవారు తప్పు చేస్తే చిన్న ఉద్యోగులని సస్పెండ్ చేసి చేతులు దులుపుకుంటున్నారని అన్నారు. కళ్యాణ లక్ష్మి పథకంలో మంజూరైన నిధులను స్వాహా చేసిన ఆర్డిఓపై సెలవు పై పంపించారని, ఎమ్మెఎల్ స్ గోదాములో సుమారు రూ 3 కోట్ల బియ్యం గోల్మాల్ జరిగితే కిందిస్థాయి అధికారులు సస్పెండ్ చేసి చేతులు దులుపుకోవడం ఎంతవరకు సమంజసం అని ప్రశ్నించారు. 15 రోజులలో చర్యలు తీసుకోవాల్సి ఉండగా నెల రోజులైనా చర్యలుతీసుకున్న దాఖలాలు లేవని మండిపడ్డారు. జిల్లాలోని అన్ని శాఖలో ప్రతి విషయములో అవినీతి అక్రమాలకు పాల్పడుతున్న అధికారులపై వెంటనే చర్యలు తీసుకోవాలని, అధికారులకు వత్తాసు పలుకుతున్న జిల్లా కలెక్టర్ ను వెంటనే బదిలీ చేయాలని వారు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో ఏఐవైఎఫ్ జిల్లా కార్యదర్శి ఆత్మకూరి చిరంజీవి, కెవిపిఎస్ జిల్లా కార్యదర్శి దుర్గం దినకర్, డివైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి గోడిసెల కార్తీక్, యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు గుండా శ్యామ్ కుమార్, పిడిఎస్యు జిల్లా కార్యదర్శి తిరుపతి, ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి సాయి కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## పదోన్నతులలో బీసీలకు న్యాయం చేయండి

**సిఎండి ప్రభాకర్ రావు కి తెలంగాణ బిసి ఇంజనీర్స్ ఫెడరేషన్ విజ్ఞప్తి**



హైదరాబాద్ (ప్రజాపాలన ప్రతినిధి ):పదోన్నతులలో రిజర్వేషన్ విషయం లో న్యాయస్థానం మరియు ప్రభుత్వం ఇచ్చిన ఆదేశాలను అమలు చేయాలని తెలంగాణ బ్యాక్ వర్డ్ క్లాస్ ఇంజనీర్స్ ఫెడరేషన్ తరుపున విద్యుత్ సంస్థల సీఎండి డి ప్రభాకర్ రావు ని కలిసి విజ్ఞప్తి చేశారు. బుధవారం విద్యుత్ ప్రధాన కార్యాలయం విద్యుత్ సౌధ లో ఫెడరేషన్ అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు దేవల్ల సమ్మయ్య సతీష్ కొట్టే ల ఆధ్వర్యంలోని ఇంజనీర్ల బృందం సీఎండి శ్రీ ప్రభాకర్ రావు ని కలిసి ఈ మేరకు వినతి పత్రాన్ని అందజేశారు. నియామక సమయంలో రిజర్వేషన్లతో పాటు పదోన్నతుల సమయంలో కూడా రిజర్వేషన్ కోట పూర్తి స్థాయిలో అమలు చేయడంతో బీసీలకు ఇతర వర్గాలకు తీరని అన్యాయం జరుగుతుందని ఆవేదన వ్యక్తం చేశారు. పదోన్నతుల సమయంలో సీనియారిటీతోపాటు మెరిట్ ను,కాన్సీక్వెన్సియల్ సీనియారిటీ, మరియు అడిక్వసి నీ పరిగణన లోనికి తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. ఎన్నో సంవత్సరాలుగా ఈ విషయంపై ఇటు యాజమాన్యాన్ని అటు న్యాయస్థానాలకు విన్నవించగా ప్రత్యేక ఆదేశాలు జారీ చేసిన ప్రయోజనం లేకుండా పోయిందని అన్నారు. ఇంజనీర్ల విజ్ఞప్తికి సానుకూలంగా స్పందించిన సీఎండి గారు తప్పకుండా పరిశీలిస్తామని హామీ ఇచ్చారు. సిఎండి గారిని కలిసిన వారిలో ఇంజనీర్లు కె రాజు, రమేష్ ,పృధ్వి , రవీందర్ శంకర్ ,నవీన్, కృష్ణ, రాజేంద్రప్రసాద్ తదితరులు ఉన్నారు.

## ప్రచార ఘట్టానికి తెర

(మొదటి పేజీ తరువాయి)

105 సమస్యాత్మక ప్రాంతాలను గుర్తించారు. అక్కడ మూడంచెల భద్రత అరెంజ్ చేశారు. ఎన్నికల రోజు ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా 3 వేల 366 పోలీస్ సిబ్బందితో పాటు.. 15 కంపెనీల కేంద్ర బలగాలతో భద్రత ఏర్పాటు చేశారు. నియోజకవర్గంలో 100 చెక్ పోస్టులు ఏర్పాటు చేశారు.

బల్క్ ఎస్సెమ్మెస్ లు వస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు సీఈవో వికాస్ రాజ్. సోషల్ మీడియా ప్రచారంపై నిషేధం ఉంటుందన్నారు. నియోజకవర్గంలో ఇప్పటికే ఓటర్ స్లిప్పులను పంపిణీ పూర్తయింది. ఆన్ లైన్ లోనూ ఓటర్ స్లిప్పులను డౌన్ లోడ్ చేసుకునే అవకాశం కల్పించారు. మొదటిసారి కొత్త నమూనా ఓటర్ కార్డులను పంపిణీ చేశారు.

మునుగోడు నియోజకవర్గం ఉప ఎన్నిక నేపథ్యంలో బీజేపీ నాయకులు, కార్యకర్తలు గూండాయిజానికి దిగారు. మునుగోడు మండలం పలివెలలో బీజేపీ కార్యకర్తలు అత్యుత్సాహం ప్రదర్శించారు. టీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ రోడ్ షోకు వెళ్తున్న టీఆర్ఎస్ శ్రేణులపైనా బీజేపీ గూండాలు రాళ్లతో, కర్రలతో దాడి చేశారు. ఈటల రాజేందర్ ఆధ్వర్యంలోనే బీజేపీ రౌడీలు ఈ దాడులకు తెగబడ్డారు. బీజేపీ రాళ్ల దాడిలో ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి, ఎమ్మెల్సీ పల్లా రాజేశ్వర్ రెడ్డి, జడ్పీ చైర్మన్ జగదీశ్ సహా పలువురికి గాయాలయ్యాయి.

సంయమనం పాటించండి : మంత్రి హరీశ్‌రావు

ఓటమి భయంతోనే బీజేపీ.. టీఆర్ఎస్ కార్యకర్తలపై దాడులకు పాల్పడుతుందని మంత్రి హరీశ్‌రావు అన్నారు. ఇలాంటి సమయంలో టీఆర్ఎస్ కార్యకర్తలు సంయమనం పాటించాలని సూచించారు. ఈ ఉప ఎన్నికలో టీఆర్ఎస్ గెలవబోతుందని తెలిసి బీజేపీ నిరాశ, నిస్పృహతో ఇలాంటి కుట్రలకు చేస్తుందని హరీశ్‌రావు ధ్వజమెత్తారు.

# తిరుపతిలో పార్స్ విస్తృత స్థాయి సమావేశం...

(మొదటి పేజీ తరువాయి)



నియామక పత్రాలు అందుకున్న వారి వివరాలు...

1.సంషేర్ సయ్యద్ ఏపీ.స్టేట్ కోఆర్డినేటర్ ,2.టి. దిలీప్ కుమార్ ,నగరి నియోజకవర్గం ,వైస్ ప్రెసిడెంట్ ,
3.ఎన్. చేక్రపాని ,వైస్ ప్రెసిడెంట్ తిరుపతి అర్బన్ ,4.పి. ముని స్వామి రిటైర్డ్ ఉద్యోగుల అనుబంధ విభాగం ప్రెసిడెంట్ ,5.జి.రేణు శ్రీ ,తిరుపతి అసెంబ్లీ మహిళా విభాగం ప్రెసిడెంట్ ,6ఎ. సుబ్రహ్మణ్యం ,కా ర్ల విభాగం ప్రెసిడెంట్ తిరుపతి అసెంబ్లీ ,7.డి. చెంద్ర కళ ,వైస్ ప్రెసిడెంట్ ,తిరుపతి రూరల్ ,8.కె.హరిసివప్ప రిటైర్డ్ ఉద్యోగుల అనుబంధ విభాగం పుంగనూరు అసెంబ్లీ ,9.ఎం. మోగిలప్ప ,రిటైర్డ్ ఉద్యోగుల అనుబంధ విభాగం ప్రెసిడెంట్ తిరుపతి అసెంబ్లీ ,10.సి. కృష్ణ మూర్తి ,జాయింట్ సెక్రటరీ తిరుపతి అసెంబ్లీ ,11.జా. వెంకటేశ్వర్లు ,జనరల్ సెక్రటరీ ఎస్సీ సంఘాల ప్రతి నిధులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రిన్సిపల్ చెప్పేవన్నీ అబద్ధాలే

(మొదటి పేజీ తరువాయి)

విద్యార్థులు ప్రశ్నించారు. అసలు జయలక్ష్మీ ఎన్నిసార్లు వసతి గృహలను సందర్శించారో సీసీ కెమెరా ఫుటేజ్?లను బయట పెట్టగలరా అంటూ ఆగ్రహం వ్యక్తం చేశారు. మీడియాని క్యాంపస్?లోకి పిలుచుకోవటానికి తాము ప్రిన్సిపల్ అనుమతులు తీసుకోవాలా అని మండిపడ్డారు. ఎంతమంది నాన్ బోర్డర్స్?ని హాస్టల్ నుంచి ఖాళీ చేయించారో, ఆ నివేదికను బహిర్గతం చేయగలరా అని ప్రశ్నించారు. అపాయింట్మెంట్ లేకుండా రోజూ ఎంతమంది విద్యార్థులను కలుస్తున్నారో బయట పెట్టాలన్నారు. వసతి గృహాల్లో ఏం అభివృద్ధి చేశారో శ్వేతపత్రం విడుదల చేయగలరా? అంటూ ప్రశ్నలు సంధిస్తూ విద్యార్థులు పోస్టర్?ను ఆవిష్కరించారు. విద్యార్థుల తీరుపై జేఎన్టీయూ యాజమాన్యం ఇప్పటివరకు నోరు మెదపలేదు. ఇది ఇలాగే కొనసాగితే విద్యార్థులు తమ ఆందోళనను ఉధృతం చేసే అవకాశం ఉంది.

# రాష్ట్ర ఎస్సీ, ఎస్టీ కమిషన్ వెంటనే భర్తీ చేయాలి

## లిడ్ క్యాప్ ను తక్షణమే పునరుద్ధరించాలి

### యు డి ఎఫ్ అధ్యక్షుడు ఆరేపల్లి రాజేందర్ డిమాండ్



హైదరాబాద్ (ప్రజాపాలన ప్రతినిధి ):రాజ్యాంగబద్ధమైన తెలంగాణ రాష్ట్ర ఎస్సీ, ఎస్టీ కమిషన్ గత ఇరవై నెలలుగా ఖాళీ ఉన్న ఎస్సీ, ఎస్టీ కమిషన్ చైర్మన్ %డ% మెంబర్ పోస్టులను ను వెంటనే నియమించి పెండింగ్ లో ఉన్న బాధితుల కేసులను వెంటనే పరిష్కరించాలని అన్నారు యునైటెడ్ దళిత్ ఫ్రంట్ అధ్యక్షుడు ఆరేపల్లి రాజేందర్.ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశం లో ఆయన మాట్లాడుతూ స్వాతంత్రం పూర్వం నుండి నుండి చర్మకార వృత్తులపై ఆధారపడిన ఎస్సీ కులాలలో మేజర్ ఉపకులమైన మాదిగలు 18లో 12% ఉన్నా బిసి కులాలలో గౌడ , చేనేత వర్గాలకు ఇచ్చిన రాయితీలు సౌకర్యాలు కల్పించి లెదర్ ఇండస్ట్రీలను నెలకొల్పి ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ఉన్నప్పుడు ప్రవేశపెట్టిన లిడ్ క్యాప్ ను ప్రస్తుత టి ఎస్ ఎల్ ఐ పి ( తెలంగాణ లెదర్ ప్రమోషన్ కార్పొరేషన్ లిమిటెడ్.) కు చైర్మన్ ను నియమించి, తెలంగాణ వ్యాప్తంగా ఉన్న 2500 ఎకరాల స్థలాల్లో పరిశ్రమలు నిర్మించి, పారిశ్రామికంగా దళితుల (మాదిగల కులవృత్తి ఆయన లెదర్ ఇండస్ట్రీలు, లేదా నూతన ఇతర పరిశ్రమలు) అభివృద్ధి కి నిధులను కేటాయించాలన్నారు. 2002 నుండి చెన్నై లోని సి ఎల్ ఆర్ ఐ లో మాస్టర్ ట్రైనింగ్ చేసిన ఆర్టిజన్స్ దాదాపు లక్ష ఇరవై వేల మంది చర్మకార కులవృత్తిపై ఆధారపడి అప్పుడు కొంత ఉపాధి పొందినా ఇప్పుడు చాలా పేదరికంలో గడుపుతున్నారని వారికి ఉద్యోగ, ఉపాధి కల్పించి వారి కుటుంబాలను ఆదుకోవాలన్నారు. తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమిషన్ లో మిగతా అన్ని కులాలకు ఇచ్చిన ప్రాధాన్యత ( బిసి, ఓసి) లకు ఇతర కులాలకు దళితులలో మాలలకు ఉన్న ప్రాధాన్యత ఎస్సి లలో పెద్ద ఉపకులమైన మాదిగలకు ఇవ్వడం లేదని,మాదిగలకు ప్రాధాన్యత ఇచ్చి ప్రొఫెసర్ సాయిలు (మాదిగ) రిటైరై సంవత్సరమైన ఇంతవరకు నియమించలేదు. దయచేసి వెంటనే ఖాళీగా ఉన్న పబ్లిక్ సర్వీస్ కమిషన్ మెంబర్ గా మాదిగలనే నియమించాలన్నారు. ఉన్నత విద్య విభాగంలో అన్ని వర్గాలకు ప్రాతినిధ్యం ఇచ్చి ప్రోత్సహిస్తున్న ప్రభుత్వం జేఎన్టీయూ యూనివర్సిటీ లో వైస్ ఛాన్సలర్, రిజిస్ట్రార్ పోస్టులకు మాదిగ, మాదిగ ఉప కులాలను నియమించాలని తెలిపారు.ఉస్మానియా, కాకతీయ ,తెలంగాణ, శాతవాహన ,మహాత్మా గాంధీ లాంటి యూనివర్సిటీలలో ఎస్సీ మాదిగలకు అర్హత కలిగిన వారిని ఖాళీగా ఉన్న పోస్టులలో నియమించాలన్నారు.తెలంగాణ తొలిదశ ఉద్యమ నాయకురాలు, మొదటి మహిళ డిప్యూటీ స్పీకర్, ఎమ్మెల్యే, శ్రీమతి .టి. యన్. సదాలక్ష్మి అమ్మ విగ్రహం ట్యాంక్ బండ్ పై లేదా అసెంబ్లీ ముందు నిర్మించాలి. లిడ్ క్యాప్ చైర్మన్ చర్మకారుల అభివృద్ధికి తోడ్పడిన మాదిగ ఆత్మగౌరవానికి ప్రతీకగా పనిచేసిన శ్రీమతి సదాలక్ష్మి అమ్మ జన్మదినాన్ని ప్రభుత్వమే అధికారికంగా నిర్వహించాలి. జూబ్లీహిల్స్ లోని మాదిగలకు కేటాయించిన 5 ఎకరాలలో మాదిగల ఆత్మగౌరమైన 'అరుంధతి' పేరు నామకరణం చేసి ఐదు ఎకరాలలో భవన నిర్మాణానికి నిధులు కేటాయించి వెంటనే నిర్మించాలన్నారు.ఎస్సీ ,ఎస్టీ సబ్ ప్లాన్స్ నిధులను పక్కదారి మళ్లించకుండా ఎస్సీ, ఎస్టీ ల అభివృద్ధికే కేటాయించి జనాభా ప్రాతిపదికన ఆయా వర్గాలకు ఖర్చు చేసి వారి ఆర్థిక అభివృద్ధికి తోడ్పడాలన్నారు.వైద్య పరంగా కార్పొరేట్, ప్రైవేట్, హాస్పిటల్స్ కి ప్రాధాన్యత ఇవ్వకుండా నిమ్స్, గాంధీ లాంటి హాస్పిటల్స్ ప్రతి జిల్లాకు ఒకటి ఉండాలి. వాటిలో పూర్తిస్థాయి డాక్టర్లు, నర్సులు, ఇతర సిబ్బందిని నియమించి పేద కుటుంబాలకు వైద్య సదుపాయాలు కల్పించి ఇతర దేశాల లాగా పూర్తిగా విద్య, వైద్యం ప్రభుత్వపరంగా ఉచితంగా అందించినప్పుడే అన్ని వర్గాలు అభివృద్ధి పథంలోకి వస్తాయి.కౌలు రైతులకు రైతుబంధు, రైతు బీమా వర్తించాలి. భూస్వాములకు కాకుండా ఎవరైతే పొలంలో కష్టపడి పని చేస్తూ వ్యవసాయ జీవనాధారంగా బ్రతుకుతున్న వారి కుటుంబాలకు న్యాయబద్ధంగా రైతులకు ఇచ్చే అన్ని స్కీములు వర్తింపజేయాలి. ఐదు నుంచి పది ఎకరాల ఉన్న వాళ్లకు మాత్రమే రైతుబంధు వర్తింపజేయాలన్నారు.ప్రభుత్వ రంగ సంస్థలను అమ్మడం, ప్రైవేట్ పరం చేయడాన్ని ఖండిస్తున్నామన్నారు. ప్రభుత్వపరంగా నడిచినప్పుడు ఆయా సంస్థలు దేశ డిజిపి లలో వారి భాగం మెరుగై ఉండేది.ప్రభుత్వమే చూసుకునేదని. కార్పొరేట్ కంపెనీలు, ప్రైవేట్ కంపెనీలు వచ్చిన తర్వాత వాటి జిడిపి తగ్గిపోతుందన్నారు.సామాన్య ప్రజలు ఎస్సీ, ఎస్టీలకు తీవ్ర భారంతో ఇంకా పేదరికంలోకి నెట్టు వేయబడుతున్నారని, దేశంలో అతిపెద్దదైన బీమా సంస్థ ఎల్ ఐ సి , విద్యుత్ సంస్థలను ప్రైవేటుపరం చేయడం వల్ల ఎస్సీ,ఎస్టీ లే ఎక్కువగా నష్టపోతున్నారు. తినే వాటిపైన జిఎస్ టి ని విధించి పేదల నడ్డి విరిస్తున్న, కేంద్ర ప్రభుత్వాన్ని తీవ్రంగా ఖండిస్తున్నాం. వీటిని ప్రైవేటు పరం చేయకుండా ప్రభుత్వ ఆధీనంలోనే నడవాలని డిమాండ్ చేస్తున్నాము.గౌడ, నేతన్న లాగా కులవృత్తిపై ఆధారపడిన స్వాతంత్రం రాకమందు నుండి చర్మకార వృత్తిపై ఆధారపడిన చర్మకారులకు ప్రభుత్వ పథకాలు, ప్రోత్సాహాలతో పాటు భీమా వర్తింపజేయాలని తెలిపారు.వివిధ సంఘాలలో పనిచేస్తున్న నాయకులు ఎకతాటి పై కి రావలసిన ఆవశ్యకత ఏర్పడింది. మనందరం లక్ష్యం ఒకటైనప్పటికీ వేరే వేరే దారిలో ప్రయాణిస్తున్నాం అందరం ఒకేదారిలో ఒకే గొడుగు కిందకి వచ్చి మన సమస్యలను, ప్రభుత్వం నుండి మనకు రావలసిన వాటాను రాజ్యాంగ బద్ధంగా సాధించుకోవాల్సిన అవసరం ఉందని తెలియజేస్తూ తమ డిమాండ్స్ ను అన్నింటిని ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర రావు కి పోస్ట్ కార్డు ఉద్యమం ద్వారా ప్రతి ఒక్కరూ ఉద్యమించాలని కోరుకుంటున్నామని ఆయన తెలిపారు.

# మధిరపై రైల్వే అధికారులు చిన్న చూపు..

**మధిరలో ఆగని రైళ్లు.. ఇబ్బంది పడుతున్న ప్రయాణికులు**



మధిర నవంబర్ 1 (ప్రజా పాలన ప్రతినిధి) ఖమ్మం జిల్లాలోని రెండవ అతి పెద్దదైన నియోజకవర్గ కేంద్రమైన మధిర రైల్వే స్టేషన్లో పలు రైళ్లకు హాల్టింగ్ ఇవ్వకపోవడంతో ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. మధిర రైల్వే స్టేషన్ నుండి సుమారు 100 గ్రామాలకు చెందిన ప్రజలు ప్రతిరోజు మధిర రైల్వే స్టేషన్ నుంచి వివిధ ప్రాంతాలకు రాకపోకలు కొనసాగిస్తున్నారు. గతంలో మధిర రైల్వే స్టేషన్లో ఆగిన రైళ్ళను కోవిడ్ తర్వాత తిరిగి రైల్వే శాఖ అధికారులు పునరుద్దించారు. గతంలో మధిరలో ఆగిన రైళ్ళను ప్రస్తుతం హాల్టింగ్ ఇవ్వటం లేదు. తిరుపతి నుంచి సికింద్రాబాద్ వెళ్లే పద్మావతి ఎక్స్ ప్రెస్ రైలు కోవిడ్ కంటే ముందు మధిరలో హాల్టింగ్ ఉండేది. కోవిడ్ తర్వాత పునరుద్దించిన రైళ్లలో ఈ రైలును మధిరలో ఆపడం లేదు. అదే విధంగా గతంలో మధిరలో ఉదయం 7-39 గంటలకు విజయవాడ వెళ్లేందుకు ప్యాసింజర్ రైలు (నెంబర్ 67211) ఉండేది. ప్రస్తుతం ఈరైలు కూడా నడవక పోవడంతో మధిర పరిసర ప్రాంత ప్రజలు ఉదయం విజయవాడ వెళ్లేందుకు ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. అదేవిధంగా గతంలో మధిర రైల్వే స్టేషన్ లో హల్టింగ్ ఉన్న గౌతమి ఎక్స్ ప్రెస్ రైలు (ట్రైన్ నెంబర్ 12738, 12737) సింహపురి ఎక్స్ ప్రెస్ రైలు (ట్రైన్ నెంబర్ 12719, 12709) లను కూడా మధిరలో ప్రస్తుతం హల్టింగ్ ఇవ్వడం లేదు.గతంలో మధిరలో ఆగిన లక్నో ఎక్స్ ప్రెస్ రైలు కూడా ప్రస్తుతం మధిర స్టేషన్లో అగటం లేదు.ఈ ట్రైన్ మధిర కంటే చిన్నదైనా ఎరుపాలెం రైల్వే స్టేషన్లో ఆగటం విచిత్రం. ఇటీవల కాజీపేట నుంచి తిరుపతికి నూతనంగా వేసిన ట్రైన్ నెంబర్ 07091, 07092 కూడా మధిరలో హల్టింగ్ లేదు. ఈ రైలు కూడా మధిర కంటే తక్కువ ఆదాయం వస్తున్న కేసముద్రంలో కూడా ఆగుతుంది. కానీ మధిరలో మాత్రం ఈ ట్రైన్ కి హాల్టింగ్ లేదు. మధిరలో ఎప్పటినుంచో నవజీవన్ ఎక్స్ ప్రెస్ రైలును (నెంబర్ 12655, 12656) ఆపాలను ఈ ప్రాంత ప్రజలు కోరుతున్నా ఇంతవరకు అతి గతి లేదు. గతంలో పెద్దపల్లి నుంచి విజయవాడ వరకు (రైలు నెం 77251) ఉన్న డెమో ప్యాసింజర్ రైలు కూడా రద్దు చేశారు. దీన్ని ఇంతవరకు కూడా పునరుద్ధరించలేదు.దసరా సెలవుల సందర్భంగా ప్రయాణికుల సౌకర్యార్థం దక్షిణ మధ్య రైల్వే ఎన్నో ప్రత్యేక రైళ్లను ఏర్పాటు చేసింది. ఇందులో చాలా రైళ్లు మధిర నుండే వెళుతుంటాయి. కానీ ఒక్క రైలు కు కూడా మధిరలో హల్టింగ్ ఇవ్వలేదు. ఖమ్మం జిల్లాలోని అనేక ప్రాంతాల నుండే కాకుండా, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని పలు ప్రాంతాల నుండి ప్రయాణికులు మధిర రైల్వే స్టేషన్ నుండి వివిధ ప్రాంతాలకు రైళ్ల ద్వారా ప్రతిరోజు ప్రయాణిస్తుంటారు. సుమారు ప్రతిరోజు లక్షన్నరకు పైగా ఆదాయం వస్తుంది. మధిర రైల్వే స్టేషన్లో ఎక్కువ రైళ్లను ఆపితే ఇంకా ఎక్కువ ఆదాయం వచ్చే అవకాశం ఉండటమే కాకుండా ప్రయాణికులకు మరింత సౌకర్యం కల్పించే అవకాశం ఉంటుంది. ఎన్నో సంవత్సరాల నుంచి మధిర రైల్వేస్టేషన్లో రైళ్లను ఆపాలని ఖమ్మం పార్లమెంట్ సభ్యులకు, స్థానిక నేతలకు ఈ ప్రాంత ప్రజలు విజ్ఞప్తులు చేస్తున్నా పట్టించుకోవటం లేదని ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు ఇప్పటికైనా రైల్వే అధికారులు స్పందించి మధిర రైల్వే స్టేషన్లో పలు రైళ్లును ఆపించే విధంగా చర్యలు తీసుకోవాలని ఈ ప్రాంత ప్రజలు ప్రయాణికులు కోరుతున్నారు.

# ముగ్గురు పెట్టుబడిదారుల కోసమే మోడీ పాలన

(మొదటి పేజీ తరువాయి)

కేవలం ఇద్దరు, ముగ్గురు పెట్టుబడిదారులకు లబ్ది చేకూర్చే విధంగా కేంద్రం ప్రయత్నిస్తోందన్నారు. రోడ్లు, ఎయిర్ పోర్టులు, పోర్టులు కొంతమంది చేతిలో బందీగా ఉన్నాయన్నారు. పెరుగుతున్న పెట్రోల్, గ్యాస్ ధరలపై ఇప్పుడు మోడీ ప్రస్తావించరని విమర్శించారు. చిన్నపాటి వ్యాపారస్తులు, రైతులకు రుణాలు దొరక్క ఎన్నో ఇబ్బందులు పడుతున్నారన్నారు. కానీ కొంతమంది పెద్దలు లోన్లు తీసుకుని ఎగ్గొట్టినా ఎలాంటి చర్యలు తీసుకోకపోవడం సిగ్గుచేటన్నారు. దేశాన్ని విడగొట్టాలని.. మత విద్వేషాలు రెచ్చగొట్టాలని బీజేపీ ప్రయత్నిస్తోందని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ క్రమంలో తాము పాదయాత్ర చేపట్టాలని నిర్ణయం తీసుకోవడం జరిగిందన్నారు. ఉన్నత చదువులు చదివిన వారికి ఉద్యోగాలు దొరకడం లేదన్నారు. విభిన్న మతాలకు చెందిన వాళ్లు సోదర భావంతో మెలగటం హైదరాబాద్ నగర ప్రత్యేకత అని రాహుల్ అభివర్ణించారు.




మీరు ఇల్లు / స్థలం కొనాలనుకుంటున్నారా...
లేదా అమ్మాలనుకుంటున్నారా?
అయితే ....
ఈ ప్రకటన మీకోసమే
సంప్రదించండి
8886911944

## పది లోగా ఓపెన్ స్కూల్లో చేరాలి



మధిర రూరల్ నవంబర్ 1 (ప్రజాపాలన ప్రతినిధి) చదువు మధ్యలో నిలిపేసిన వారు నేరుగా ఓపెన్ స్కూల్లో చేరి చదువును కొనసాగించుకోవచ్చని తెలంగాణ ఓపెన్ స్కూల్ సొసైటీ జిల్లా కోఆర్డినేటర్ పాపారావు కోరారు. మంగళవారం తహసీల్దార్ మరియు ఎంపీడీవో కార్యాలయంలో ఓపెన్ స్కూలుకు సంబంధించిన గోడపత్రికలను డిప్యూటీ తహసీల్దార్ రాజేష్ ఎంపీడీవో కుడుముల విజయభాస్కర్ రెడ్డితో కలిసి ఆయన ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ ఓపెన్ స్కూల్ సొసైటీ ద్వారా పదవ తరగతి మరియు ఇంటర్మీడియట్ లో చేరేందుకు ఈనెల 10వ తేదీ వరకు అవకాశం ఉన్నదన్నారు. అర్హులైన వారు ప్రవేశం పొందాలనుకునేవారు మధిర టీవీఎం పాఠశాలలో 9441018685 నంబర్లో సంప్రదించవలసినదిగా ఆయన కోరారు.

## విద్యుత్ షాక్ తో మృతి చెందిన కుటుంబంలో ఒకరికి గవర్నమెంట్ ఉద్యోగం ఇవ్వాలి..

### కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు సున్నం వసంతం



చేవెళ్ల,నవంబర్ 01 (ప్రజాపాలన):కరెంట్ షాక్ తగిలి మృతి చెందిన యాదయ్య కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలని చేవెళ్ల నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు సున్నపు వసంతం డిమాండ్ చేశారు. మంగళవారం మండల పరిధిలోని తల్లారం గ్రామానికి వెళ్లి బాధిత కుటుంబాన్ని ఓదార్చి కుటుంబ సభ్యులకు రూ.10వేలు ఆర్థిక సహాయం అందజేశారు. విద్యుత్ అధికారుల నిర్లక్ష్యంతో ఓ నిండి ప్రాణం బలైందని,యాదయ్య మరణం వారి కుటుంబానికి తీరని లోటని అన్నారు. మృతిని కుటుంబానికి రూ.10 లక్షల ఎక్స్ గ్రేషియా చెల్లించి కుటుంబ సభ్యుల్లో ఒకరికి ప్రభుత్వ ఉద్యోగం ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో... చేవెళ సొసైటీ చైర్మన్ దేవర వెంకట్ రెడ్డి, మండల పార్టీ అధ్యక్షుడు వీరేందర్ రెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శి యాలాల మహేశ్వర్ రెడ్డి, ఎంపీటీసీ గుండాల రాములు, మాజీ ఎంపీటీసీ పెంటయ్య గౌడ్ , ఎస్సీ సెల్ జిల్లా ఉపాధ్యక్షుడు బి.శ్రీనివాస్, తల్లారం సంజీవ, నవీన్, గ్రామస్థులు తదితరులు పాల్గొన్నారు.

## అప్ డేట్ చేయడం ద్వారా ఆధార్ మరింత శక్తివంతం

### జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్



ఆసిఫాబాద్ జిల్లా నవంబర్ 1 (ప్రజాపాలన, ప్రతినిధి) : ఆధార్ కార్డును అప్డేట్ చేయడం ద్వారా మరింత శక్తివంతంగా మార్చవచ్చని జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ అన్నారు. మంగళవారం జిల్లా కేంద్రంలోని కలెక్టర్ చాంబర్లో ఆధార్ అప్డేట్ సంబంధిత గోడ ప్రతులను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ 10 సంవత్సరాల క్రితం పొందిన ఆధార్ కార్డు అప్డేట్ చేయడం ద్వారా ప్రభుత్వ పథకాలును పొందడం సులభతరం అవుతుందని తెలిపారు. ఒక దేశం ఒక రేషన్ కార్డు కార్యక్రమం కింద లబ్ధిదారులు దేశంలో ఎక్కడి నుండైనా రేషన్ పొందవచ్చని, బ్యాంకు ఖాతాను గెలవడం సులభతరం అవుతుందని, మొబైల్ సిమ్ కార్డు, వివిధ స్కాలర్షిప్ పథకాలను పొందేందుకు సౌలభ్యమని తెలిపారు. దాదాపు 1 వెయ్యి ప్రభుత్వ పథకాలు కార్యక్రమాల వయోజనాల లబ్ధి పొందవచ్చుని, అన్నారు. ఈ కార్యక్రమంలోఈడీఎం గౌతమ్,గడ్డల సురేష్,సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

## ప్రజలకు ఆరోగ్యకరమైన సేవలు అందించాలి



చేవెళ్ల,నవంబర్ 01 (ప్రజాపాలన):రంగారెడ్డి జిల్లా వైద్యాధికారిబి.వెంకటేశ్వరావు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆలూరులో ఇన్స్పెక్షన్ చేశారు.తర్వాత స్టాఫ్ అందరితో రివ్యూ మీటింగ్ లో పాల్గొన్నారు. అందులో భాగంగా అందరూ డ్రెస్ కోడ్ పాటించినందుకు స్టాఫ్ నర్సులను అభినందించారు అలాగే నవజాత శిశువుల గురించి, నవజాత శిశు మరణాల గురించి వారి జాగ్రత్తలు, ప్రీ మెచ్యూర్ డెలివరీ లోబర్త్ వైట్ మాతృ మరణాల గురించి గర్భిణీల రిజిస్ట్రేషన్ స్టాఫ్ అందరికీ దిశా దశ నిర్దేశించి ప్రభుత్వం ఇచ్చిన టార్గెట్స్ ను అందరూ రీచ్ అయ్యి ప్రజలకు మంచి ఆరోగ్యకరమైన పరిస్థితిని కల్పించాలని ఎక్కడ కూడా క్రమశిక్షణ రాహిత్యం జరగకూడదని హెచ్చరించారు. వైద్య సిబ్బంది సకాలంలో విచ్చేసి ప్రజలకు ఆరోగ్య సేవలను అందించాలని సూచించారుఈ సమావేశానికి శ్రీనివాస్, సిహెచ్ఓ గోపాల్ రెడ్డి ,మెడికల్ ఆఫీసర్ డాక్టర్ రఘు బాబు, డివిజన్ హెల్త్ ఎజికేటర్ సుదర్శన్, పీహెచ్ఎల్ సూపర్వైజర్స్, ఏఎన్ఎం, ఆసుపత్రి సిబ్బంది పాల్గొన్నారు

# జోడో పాదయాత్రకు కార్యకర్తలు తరలింపులో మల్లు నందిని కృషి అమోఘం: రాహుల్



మధిర నవంబర్ 01(ప్రజాపాలన ప్రతినిధి) మధిర నియోజకవర్గం లోని కాంగ్రెస్ కార్యకర్తలకు దిశా నిర్దేశం చేస్తూ మరోవైపు జిల్లా కాంగ్రెస్ నాయకులను సమన్వయం చేసుకుంటూ, హైదరాబాదులో సోమవారం రాహుల్ గాంధీ నిర్వహించిన జోడో పాదయాత్రకు ఖమ్మం జిల్లా నుండి భారీ స్థాయిలో కాంగ్రెస్ కార్యకర్తలు తరలి వెళ్ళటంలో తెలంగాణ రాష్ట్ర సీఎల్పీ నేత మల్లు భట్టి విక్రమార్క సతీమణి జిల్లా కాంగ్రెస్ నాయకురాలు అమ్మ ఫౌండేషన్ చైర్మన్, సామాజిక సేవకులు మల్లు నందిని పాత్ర అమోఘం అంటూ జిల్లా కాంగ్రెస్ కార్యకర్తలు నాయకులు కొనియాడారు. ఖమ్మం జిల్లాలో కాంగ్రెస్ పార్టీ అభివృద్ధి కోసం మల్లు నందిని 20 సంవత్సరాలుగా ఎంతో కృషి చేస్తున్నారు. కాంగ్రెస్ కార్యకర్తల కష్టసుఖాల్లో అండగా ఉ ంటున్నారు. మధిర ఎమ్మెల్యే రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ శాసనసభ పక్ష నేతగా మల్లు భట్టి విక్రమార్క రాష్ట్ర రాజకీయాల్లో, కాంగ్రెస్ పార్టీ వ్యవహారాల్లో కీలక పాత్ర పోషిస్తూ నిరంతరం బిజీగా ఉంటున్నారు. ఈ తరుణంలో ఖమ్మం జిల్లాలో కాంగ్రెస్ కార్యకర్తలకు మల్లు నందిని అండగా ఉంటూ, పార్టీ కార్యక్రమాల్లో పాల్గొంటూ దిశ నిర్దేశం చేస్తున్నారు. అంతేకాకుండా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అనుసరిస్తున్న ప్రజా వ్యతిరేక ఉద్యమాలపై కార్యకర్తలతో కలిసి ఆమె ఉద్యమాల్లో పాల్గొన్నారు. 2018 అసెంబ్లీ ఎన్నికల్లో రాష్ట్ర ప్రచార కమిటీ చైర్మన్ హోదాలో భట్టి విక్రమార్క రాష్ట్ర వ్యాప్తంగా పర్యటించారు. ఆ సమయంలో మధిర ఎమ్మెల్యేగా పోటీ చేసిన మల్లు భట్టి విక్రమార్క గెలుపు బాధ్యతను మల్లు నందిని సవాలుగా తీసుకొని కాంగ్రెస్ పార్టీని గెలిపించారు. హైదరాబాదులో జరిగే రాహుల్ జోడో పాదయాత్రకు ఖమ్మం పార్లమెంట్ పరిధిలో నుండి భారీ జన సమీకరణ చేయాలని కాంగ్రెస్ పార్టీ అధిష్టానం సూచించింది. భట్టి విక్రమార్క రాహుల్ పాదయాత్రలో బిజీగా ఉన్నారు. అటువంటి పరిస్థితుల్లో మల్లు నందని జన సమీకరణ బాధ్యతలను తీసుకున్నారు. రేయంబగళ్ళు మల్లు నందని జిల్లా అంతా పర్యటించి రాహుల్ జూడో పాదయాత్ర విజయవంతం చేయాలని జిల్లా కాంగ్రెస్ శ్రేణులకు పిలుపు నిచ్చింది.

అంతేకాకుండా పాదయాత్రకు వెళ్లే వారందరికీ ప్రత్యేక బస్సులు ఏర్పాటు చేసి భోజన సదుపాయాలు కల్పించారు. మల్లు నందిని కృషితో జిల్లా నలుమూలల నుండి కాంగ్రెస్ కార్యకర్తలు హైదరాబాదు తరలి వెళ్లి రాహుల్ గాంధీ పాదయాత్రలో పాల్గొన్నారు. అంతేకాకుండా రాహుల్ గాంధీతో కలసి కొద్దీ దూరం పాదయాత్ర చేసే అవకాశం మల్లు నందినికి లభించింది. దీంతో మల్లు నందిని ఖమ్మం జిల్లాలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో చేపట్టిన కార్యక్రమాలు, జోడో పాదయాత్ర విజయవంతం కోసం చేసిన ప్రచార కార్యక్రమాలు ఖమ్మం జిల్లాలో భట్టి విక్రమార్క ప్రజా సమస్యలపై చేపట్టిన పాదయాత్ర గురించి రాహుల్ గాంధీకి మల్లు నందిని వివరించారు. మల్లు నందిని జూడో పాదయాత్ర విజయవంతం కోసం చేసిన కృషిని రాహుల్ గాంధీ అభినందిస్తూ కీప్ టప్ అంటూ మల్లు నందినిపై ప్రశంసల జల్లు కురిపించారు. మల్లు నందిని స్ఫూర్తిగా తీసుకొని కాంగ్రెస్ నాయకులు పనిచేసి రానున్న ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీని అధికారంలోకి తీసుకురావాలని కార్యకర్తలు కోరుతున్నారు.

## పలు గ్రామాల్లోపంటలను పరిశీలించిన శాస్త్రవేత్తలు



మధిర నవంబర్ 1 (ప్రజా పాలన ప్రతినిధి) మండలంలోని మల్లారం, జాలిముడి, సిరిపురం గ్రామాలలోని మిరప మరియు వరి పంటలను మంగళవారం వైరా కె వి కె శాస్త్రవేత్తలు డాక్టర్ హేమంత్ కుమార్, డాక్టర్ రవికుమార్ పరిశీలించి రైతులకు తగు సూచనలు చేశారు. ప్రస్తుత కాలంలో మిరప పంటకు ఎండు తెగులు వచ్చే అవకాశం ఉన్నదన్నారు అందువల్ల రైతులుఎండు తెగులు నివారణకు కాపర్ ఆక్సి క్లోరైడ్ 3 గ్రాములు (లేదా) కాపర్ హైడ్రాక్సైడ్ 2.5 గ్రాములు (లేదా) కార్బన్డిజం 1గ్రాము లీటర్ నీటికి కలిపి తెగులు ఆశించిన మొక్కలకు మరియు చుట్టూ ఉన్న మొక్కల మొదళ్లలో పోయాలన్నారు. అదేవిధంగా కోమ్మ కుళ్ళు తెగులు నివారణకు కాపర్ ఆక్సి క్లోరైడ్ 30 గ్రాములు మరియు స్టెప్టో సైక్లిన్ ఒక గ్రాము పది లీటర్ల నీటికి(లేదా) పైరాక్సోస్ట్రోబిన్ మరియు మెటీరాం మూడు గ్రాములు లీటర్ నీటికి కలిపి పిచికారి చేయాలన్నారు. బ్యాక్టీరియా ఆకుమచ్చ తెగులు నివారణకు కాపర్ ఆక్సి క్లోరైడ్ 30 గ్రాములు మరియు స్టెప్టో సైక్లిన్ ఒక గ్రాము పది లీటర్ల నీటికి కలిపి పిచికారి చేసుకోవాలన్నారు. కొత్త రకం నల్ల తామర పురుగులు నివారణకు ఒక ఎకరానికి నీలిరంగు జిగురు అట్టలు 20 నుండి 30 వరకు పెట్టాలన్నారు. అదేవిధంగా వరిలో సుడిదోమ నివారణకు బుప్రోఫెన్ జిన్ 1. 6 గ్రాములు (లేదా) డైనోటెఫ్యురాన్ 0.4 గ్రాములు (లేదా) పైమెట్రోజైన్ 0.6 గ్రాములు లీటర్ నీటికి కలిపి పిచికారి చేయాలన్నారు. ఆకు చుట్టు పురుగు నివారణకు కార్టాప్ హైడ్రో క్లోరైడ్ 2 గ్రాములు (లేదా) క్లోరాన్ ట్రనిలిప్రోల్ 0.3 మిల్లీ గ్రాములు లీటర్ నీటికి కలిపి పిచికారి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో మల్లారం, జాలిముడి, సిరిపురం సర్పంచులు మందడపు ఉపేంద్రరావు, తడికమల్ల ప్రభాకర రావు, కనకపుడి బుచ్చయ్య మధిర వ్యవసాయ అధికారి శ్రీనివాస రావు ఏఈఓలు వంశీకృష్ణ, కమల్ హాసన్, రైతుబంధు గ్రామ కోఆర్డినేటర్లు బొగ్గుల కృష్ణారెడ్డి, వేమిరెడ్డి శ్రీనివాసరెడ్డి, గుర్రాల సైదిరెడ్డి మరియు రైతులు పాల్గొన్నారు.

## గల్ఫ్ కార్మిక సంక్షేమ నిధిని ఏర్పాటు చేయాలని కొండ సురేఖకు వినతి



జన్నారం, అక్టోబర్ 31, ప్రజాపాలన: తెలంగాణలోని జూడో పాదయాత్రలో 500 కోట్లతో గల్ఫ్ కార్మిక సంక్షేమ పండు ఏర్పాటు చేయాలని తెలంగాణ గల్ఫ్ జేఏసీ ఆధ్వర్యంలో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి టీ మల్లికార్జున్, ఈ సందర్భంగా తెలంగాణ గల్ఫ్ కార్మికుల పండు కోసం, డిమాండ్లతో కూడిన పత్రాలను మాజీ మంత్రి కొండ సురేఖకు అందివ్వడం జరిగిందని, మంచిర్యాల జిల్లా జన్నారం మండలం తిమ్మాపూర్ గ్రామానికి చెందిన మల్లికార్జున్ తెలియపరుస్తూ, రాహుల్ గాంధీ చేపట్టిన జోడోయాత్రలో ఆయన పాల్గొన్నారు. గల్ఫ్ కార్మికుల సమస్యలను పరిష్కరించేందుకు కృషి చేయాలని జోడు పాదయాత్రలో రాహుల్ గాంధీని కోరారు. ఈ సందర్భంగా గల్ఫ్ దేశంలో గల్ఫ్ కార్మికులు ఒకవేళ ఎవరైనా మరణిస్తే గల్ఫ్ మృతుల కుటుంబాలకు ఐదు లక్షల రూపాయలు ప్రభుత్వం తరపున ఎక్స్ గ్రేషన్ అందేలా రాహుల్ గాంధీ తన జోడు పాదయాత్రలో రాష్ట్ర ప్రభుత్వానికి తెలియజేయాలని ఆయన కోరారు.

## యాదాద్రిలో బ్రేక్ దర్శనాలు



యాదాద్రి: యాదాద్రిలో బ్రేక్ దర్శనాలు ప్రారంభమయ్యాయి. ఆలయంలో నిన్నటి నుంచి వీవీఐపీ, వీఐపీ బ్రేక్ దర్శనాలను ప్రవేశపెట్టారు. ప్రతి రోజు ఉదయం 9 నుంచి 10 గంటల వరకు, సాయంత్రం 4 గంటల నుంచి 5 వరకు రెండు గంటలపాటు బ్రేక్ దర్శనాలు కల్పిస్తున్నట్టు ఆలయ ఈవో గీత తెలిపారు. కార్తీకమాసం తొలి సోమవారం సందర్భంగా రెండు దఫాలుగా 292 మంది భక్తులు ఈ టికెట్లు తీసుకున్నారని, వీటి ద్వారా రూ. 87,600 ఆదాయం సమకూరినట్టు చెప్పారు. కార్తీకమాసం తొలి సోమవారం సందర్భంగా యాదాద్రి నిన్న భక్తులతో కిటకిటలాడింది. 354 జంటలు సత్యనారాయణస్వామి వ్రతాల్లో పాల్గొన్నాయి. వీటి ద్వారా రూ. 2,83,200 ఆదాయం ఆలయానికి సమకూరింది. కాగా, సంపూర్ణ చంద్రగ్రహణం కారణంగా ఈ నెల 8న యాదాద్రిలోని ప్రధాన, అనుబంధ ఆలయాలను మూసివేయనున్నారు. ఆ రోజున ఉదయం 8.15 గంటల నుంచి రాత్రి 8 గంటల వరకు ద్వారబంధనం జరుగుతుందని ఈవో గీత తెలిపారు.

## అనుమతులు లేకపోయినా.. అనంతగిరి అడవిలో నైట్ క్యాంపింగ్

వికారాబాద్ టౌన్ : అనంతగిరిలో నైట్ క్యాంపింగ్ పర్మిషన్? లేకపోయినా కొంతమంది ఇష్టమున్నట్టు వ్యవహరిస్తున్నారు. పోలీస్ , ఫారెస్ట్ శాఖలు రెండూ 24 గంటలు అనంతగిరిలో పనిచేసినా అసాంఘిక కార్యక్రమాలు ఆగడం లేదన్న వాదనలు వినిపిస్తున్నాయి. పర్యాటకులు అడవి ప్రాంతంలో టెంట్లు వేసుకొని వుడ్ ఫైర్ పెట్టుకుంటున్నారు. దీనికి అక్కడ ఉన్న సిబ్బంది అలసత్వమా లేక.. మరేదైన కారణమా అన్నదానికి మాత్రం సమాధానం దొరకడం లేదు. అనంతగిరి అడవీ ప్రాంతంలో క్యాంప్? ఫైర్? వంటి దృశ్యాలు చూసినవారు చాలా అనుమానాలు వ్యక్త పరుస్తున్నారు. నైట్ క్యాంపింగ్.. ట్రెక్కింగ్? అనుమతులు లేకున్నా కొంతమంది అదే పనిగా ఇక్కడే మకాం వేస్తున్నారు. ట్రెక్కింగ్?కు అటవీ శాఖ అనుమతి కంపల్సరీ తీసుకోవాలి, కానీ.. కొందరు దూర ప్రాంతాల నుండి వచ్చి ఇక్కడ హల్?చల్? చేస్తున్నారు. రాత్రి సమయాల్లోట కారులో వస్తున్న యువకులు పెద్ద పెద్ద సౌండ్స్?తో పాటలు వింటూ హంగామా చేస్తున్నారు.




# ప్రజాపాలన

సంపాదకీయం

బుధవారం 02, నవంబరు 2022


## కాలం కోరుతున్న వామపక్షాల ఏకీకరణ

ఇటీవల విజయవాడలో ముగిసిన భారత కమ్యూనిస్ట్ పార్టీ (సీపీఐ) 24వ జాతీయ మహాసభలు, దేశానికి ఒక దిశా నిర్దేశంగా నిలుస్తాయని, ఆ క్రమంలో ప్రజాస్వామ్యాన్ని, రాజ్యాంగాన్ని, సమాఖ్య వ్యవస్థను, లౌకికవాదాన్ని కాపాడడం వామపక్ష పార్టీల తక్షణ కర్తవ్యమని, వాటిలో పాల్గొన్న పలువురు నాయకులు ఉద్ఘాటించారు. బీజేపీ దుష్పరిపాలన దేశాన్ని లోతైన సంక్షోభంలోకి నెట్టిందని, దేశ ప్రజలపై మతోన్మాద ఫాసిస్టు దాడులు దేశ లౌకిక ప్రజాతంత్ర వ్యవస్థను, స్వేచ్ఛ, ఐక్యతలను తీవ్రంగా బలహీనపరుస్తున్నదని, దేశ సార్వభౌమాధికారానికి ముప్పు తెచ్చి పెడుతున్నదని, అందుకే సెక్యులర్, ప్రజాతంత్ర, వామపక్ష శక్తుల సువిశాల కూటమిని నిర్మించడం, కమ్యూనిస్టుల ఏకీకరణ జరగడం అవశ్యమని రాజకీయ తీర్మానం పేర్కొన్నది. ఇతర వామపక్ష, లౌకికవాద, ప్రజాతంత్ర పార్టీలతో కలిసి బిజెపిపై తమ పార్టీ పోరాటం చేస్తుందని సీపీఐ నాయకులు స్పష్టం చేశారు. తెలంగాణ ముఖ్యమంత్రి కేసీఆర్ ఇచ్చిన 'బీజేపీ ముక్త్ భారత్' పిలుపు, జాతీయ అభివృద్ధి ప్రత్యామ్నాయ ఎజెండా ఆవశ్యకత నేపథ్యంలో, ఇదొక కీలక మలుపు, ఆశించదగ్గ పరిణామం. 2004 లోక్‌సభ ఎన్నికలలో 43 స్థానాలు గెలుచుకున్న సీపీఐ(ఎం), 10 స్థానాలు గెల్చుకున్న సీపీఐ, కేంద్రంలో కీలకమైన పాత్ర పోషించి, అవిభక్త కమ్యూనిస్ట్ పార్టీ 1952 రోజుల నాటి ప్రాధాన్యాన్ని గుర్తుకు తెచ్చేవిధంగా ఉండేవి. అలాంటిది, 2019 సార్వత్రిక ఎన్నికల్లో సీపీఐ రెండంటే రెండు స్థానాలతో, సీపీఐ(ఎం) మూడంటే మూడు లోక్‌సభ స్థానాలతో సరిపుచ్చుకోవాల్సి వచ్చింది. ప్రజాబలమున్న వామపక్షాల ప్రాబల్యం పడిపోతే దానివల్ల లాభపడేది దినదిన ప్రవర్ధమానమౌతున్న మతతత్వ అతివాదమే. ఇది దేశానికి, భారత జాతికి ఏమాత్రం అభిలషణీయం కాదు. ప్రజాస్వామ్య ప్రజా ఉద్యమాలు నిర్వహించడంలో ముందు వరుసలో ఉండే ఉభయ కమ్యూనిస్ట్ పార్టీలు, ఒకింత వెనుకంజలో వుండడమే దీనికి కారణం. సీపీఐ జాతీయ మహాసభలు జరిగిన తీరుతెన్నులు, కలిసి పోరాడడానికి సంసిద్ధత వ్యక్తం చేసిన సీపీఐ(ఎం) తీరు, విశ్లేషించి చూస్తుంటే, అద్యతన భవిష్యత్తులో దేశస్థాయి రాజకీయరంగంలో పెనుమార్పులకు అవకాశం ఉన్నట్లు అర్థం చేసుకోవచ్చు. ఒక్కసారి చరిత్రలోకి తొంగి చూస్తే, అక్టోబర్ 17, 1920న తాష్కెంటులో భారత కమ్యూనిస్ట్ పార్టీ స్థాపన, డిసెంబర్ 26, 1925న కాన్పూర్ వేదికగా, భారతదేశంలో కమ్యూనిస్ట్ పార్టీ ఆవిర్భావం, జ్ఞప్తికి వస్తాయి. ఆ రెండు కూడా భారతదేశ పరంగా చారిత్రక ప్రాధాన్యం సంతరించుకున్న అద్భుత సందర్భాలు. అలాగే, అవిభక్త భారత కమ్యూనిస్ట్ పార్టీ సారథ్యంలో సాగిన ప్రపంచ ప్రఖ్యాత తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటం, దరిమిలా 72 ఏళ్ల క్రితం, 1951 అక్టోబర్‌లో సందర్భోచిత ఉపసంహరణ, స్వాతంత్ర్యానంతరం పార్లమెంటులో ప్రధాన ప్రతిపక్షంగా ఉన్న భారత కమ్యూనిస్ట్ పార్టీ కాలానుగుణంగా చోటుచేసుకున్న మార్పుల కారణాన అతివాద, మితవాద వర్గాలుగా, నక్సలైట్లుగా, మావోయిస్టులుగా, మధ్యలో మితవాద వర్గం వారు డాంగేయులుగా, మోహిత్ సేన్ పక్షం వారిగా, చీలిపోవడం భారతదేశ రాజకీయ చరిత్రలో కీలక ఘట్టాలు. కమ్యూనిస్ట్ పార్టీ ఆవిర్భావ, పరిణామక్రమంలో భాగంగా, ప్రథమ పార్టీ మహాసభలో (1943 మే నెల) పీసీ జోషి సెక్రటరీ జనరల్‌గా ఎన్నిక కావడం, ఐదేళ్ల తర్వాత జరిగిన రెండవ మహాసభలో (మార్చ్ 1948) ఆయన స్థానంలో రణదివే రావడం, రణదివే స్థానంలో 1950 జూన్ నెలలో చండ్ర రాజేశ్వరరావును ఎన్నుకోవడం ఆసక్తి రేకెత్తించే అంశాలు. మూడు సంవత్సరాల పాటు సుదీర్ఘంగా జరిగిన వీరోచిత తెలంగాణ సాయుధ ప్రతిఘటనను సవివరంగా, 'వీర తెలంగాణా విప్లవ పోరాటం గుణపాఠాలు' పేరుతో పుస్తకం రాసిన పుచ్చలపల్లి సుందరయ్య, ఆ పోరాటాన్ని ఉపసంహరించుకుంటూ చేసిన నిర్ణయం నేపథ్యం డాక్యుమెంట్ చేశారు. భారత కమ్యూనిస్ట్ పార్టీలో భవిష్యత్ చీలికకు పునాదులు పడ్డ వివరాలు అందులో ఉన్నాయి. అంతర్గతంగా ఉండిపోయిన భారత కమ్యూనిస్ట్ పార్టీలోని విధానపరమైన అభిప్రాయ భేదాలు, భారత-చైనా యుద్ధం జరిగినప్పుడు, నెహ్రూకు మద్దతు ఇచ్చే విషయంలో బాహాటంగా బహిర్గతమయ్యాయి. చైనా ఏకపక్షంగా యుద్ధ విరమణ చేసిన తర్వాత, రాజీ మార్గంలో నడిచిన కమ్యూనిస్ట్ పార్టీ నాయకత్వం, మితవాద వర్గానికి చెందిన డాంగేను పార్టీ చైర్మన్‌గా, మితవాద%--%అతివాద వర్గాలకు సమాన దూరంలో ఉన్న ఇఎంఎస్ నంబూద్రిపాద్‌ను సెక్రెటరీ జనరల్‌గా నియమించింది. తదనంతర పరిణామాల కారణాన పార్టీలో చీలిక అనివార్యమయింది. ఏప్రిల్ 11, 1964న నంబూద్రిపాద్, జ్యోతిబసులతో సహా 32 మంది డాంగే విధానాలను వ్యతిరేకిస్తూ, జాతీయ కౌన్సిల్ సమావేశాలనుంచి నిష్క్రమించడంతో, వారందరినీ పార్టీ నుంచి తొలగిస్తున్నట్లు ప్రకటించారు. ఆంధ్రప్రదేశ్‌లోని తెనాలిలో బహిష్కృత అతివాద వర్గం సమావేశమవడం, 1964 అక్టోబర్-నవంబర్‌లో కలకత్తా కాంగ్రెస్ పేరుతో అతివాద వర్గం, సమాంతరంగా బాంబేలో డాంగే నాయకత్వంలోని మితవాద వర్గం సమావేశం కావడం జరిగింది. కలకత్తాలో సమావేశమైన వారు భారత కమ్యూనిస్ట్ పార్టీ (మార్క్సిస్ట్)గా అవతరించగా, బాంబేలో సమావేశమైన వారు భారత కమ్యూనిస్ట్ పార్టీగా ఉండిపోయారు. కమ్యూనిస్ట్ పార్టీ చీలిపోవడంతో, కమ్యూనిస్ట్ ఉద్యమం బలహీనపడింది అనేది నిస్సందేహం. క్రమేపీ ఉభయ కమ్యూనిస్ట్ పార్టీలు అనేక కారణాల వల్ల బలహీనపడ సాగాయి. దీనికి దేశీయ కారణాలతో పాటు అంతర్జాతీయ కారణాలు కూడా లేకపోలేదు. సోవియట్ యూనియన్‌లో కమ్యూనిస్ట్ పతనం, 1978 తరువాత చైనా అవలంబిస్తున్న నూతన ఆర్థిక విధానం దీనికి కొంత కారణం అనాలి. చైనాలో కమ్యూనిస్ట్ పార్టీ ఇంకా బలంగా ఉన్నప్పటికీ, అలనాటి మార్క్సిజం, లెనినిజం, మావో ఆలోచనా విధానంలో మార్పు కొట్టొచ్చినట్లు కనపడ సాగింది. సామ్యవాదం చివరి మెట్టు అనేది, నూతన ప్రజాస్వామ్యం మధ్యే విడత అన్న నినాదంతో ఆర్థిక విధానంలో మార్పులు తెచ్చింది చైనా ప్రభుత్వం. 'సామ్యవాద మార్కెట్ ఎకానమీ' అన్న నినాదం కూడా తెచ్చారు. కమ్యూనిజాన్ని వీడడం వల్లనే చైనా విజయాలను సాధిస్తోందని కూడా అనడం మొదలైంది. ఈ నేపథ్యంలో మన దేశ వామపక్ష ఉద్యమం కూడా కొంత దెబ్బ తినింది. 1991 తరువాత భారత్‌లో అమల్లోకి వచ్చిన నూతన ఆర్థిక విధానం కూడా వామపక్షాల బలాన్ని దెబ్బ తీసిందని చెప్పుకోవచ్చు. దినదినం బలపడుతున్న ఎగువ, దిగువ మధ్యతరగతి వర్గానికి జనాన్ని నూతన ఆర్థిక విధానాలవైపు మళ్లించగల వనరులున్నాయి. ఆ వర్గాలను ఎలా ప్రభావితులను చేయాలో సరిగ్గా అర్థం చేసుకోలేని వామ పక్షాలు బలహీన పడసాగాయి. వీటన్నింటికీ వ్యతిరేకంగా పోరాడాల్సిన బాధ్యత వామపక్షాలపైన వుంది. అది విడి-విడి పోరాటాలతో కుదరదు. చీలిపోయిన వామపక్షాలకు ఇది సాధ్యపడని విషయం. సైద్ధాంతిక పరంగా, ఆర్థిక అంశాల పరంగా ఎదుర్కోవాలి. ఇప్పుడున్న పరిస్థితులలో వామపక్షాలు కలిసి పనిచేయకపోతే వాటి మనుగడ ప్రశ్నార్థకమే! సెక్యులరిజం, ప్రజాస్వామ్య మనుగడకు నిబద్ధ కేడర్ కలిగి ఉన్న కమ్యూనిస్ట్ పార్టీల ఐక్యత అత్యంత అవశ్యం. ఆ దిశగా సీపీఐ జాతీయ మహాసభల నిర్వహణ జరగడం విశేషం.

# సామాజిక మాధ్యమం- దాని ప్రమాదకర పార్శ్వం!

టెక్నాలజీ అనే రెండువైపుల పదునున్న ఆయుధాన్ని అలవోకగా అందరూ వాడేస్తున్నారు! అవగాహన ఉన్నవారు, అదిఅందించే ఫలాలను ఆస్వాదిస్తుంటే, అవగాహన లేనివారు అనుకోని ఆపదల్లో చిక్కుకుంటున్నారు! పూర్తి అవగాహనలేకుండా దాన్ని వాడడం అనేది, కొబ్బరికాయ దొరికిన కోతి చేసే కోణంగి చేష్టలతో పోల్చదగిన కొంటె చర్య! డ్రగ్స్ తయారు చేసేవాడు గాని, వాటిని అమ్మేవాడు గాని, వాటికి బానిసకాడు. అలా ఐతే అటువంటి మహమ్మారివాడితోనే అంతరించి పోతుంది! కాని అలా జరుగదు, అది పుట్టేదే అత్యాసకు ప్రేరణగా! అందుకే అత్యాశకు అనైతికవ్యాపారం ఆలవాలం! ప్రతి అనుత్పాదక వ్యాపారానికి, పరుల మూర?త్వం,అమాయకత్వమే పెట్టుబడి! ఈరెండింటితోప్రజలెంత మిడిమిడి జ్ఞానంతో ఉంటే ఆవ్యాపారం అంతగా పూలూ కాయలు కాచేస్తుంది. భారతదేశ సనాతన విధానం, ప్రజలను ఆధునిక శాస్త్రీయ విజ్ఞానాన్ని అంతగా అందుకోనీయదు. అన్నిటికి అదృశ్యశక్తే మూలం, మానవ ప్రయత్నం నిమిత్త మాత్రం, అనే నైరాశ్యం, నూతనాన్వేషణ ప్రేరణకు ప్రతిబంధకం. ఫలితంగా స్వార్థం, విచక్షణా రాహిత్యంప్రభలిపోయి రాక్షసత్వం రాజ్యమేలుతుంది! అందుకే ప్రపంచ దేశాలకు నేడు ఈ దేశం అలాంటి వ్యాపారాలకు అతి పెద్దమార్కెట్టైకూచుని, ప్రతి పేదవాడి పైసా పీల్చేస్తుంది! మనిషి యొక్క ఆలోచన, పురాతన ప్రాథమిక అవసరాలైన కూడు, గుడ్డ, నీడ ( ఆహారం, వస్త్రం, వసతి) లను దాటి ఎపుడైతే సౌకర్యాలు, సుఖాల వైపు పురోగమించిందో, అపుడే అంతకుఅనేకరెట్లు ఆపదలను, అనర్థాలను ఆపాదించుకుంది. సుఖసౌఖ్యాలకొరకు కనిపెట్టే ప్రతి ఆధునిక ఆవిష్కరణ వాడకం, ఎంతో అప్రమత్తత అణుకువలతో కూడుకున్నది. అవి లోపించిన ప్రజల్లో అలాంటి ఆవిష్కరణలన్నీ పిచ్చోడిచేతిలోని రాళ్ళైఔతాయి! ఆకోవలోనే, నేడు అందరికీ అందుబాటులోకి వచ్చిన వాట్సాప్, ఫేక్ బుక్కు, ట్విట్టర్, ఇన్స్టాగ్రామ్, వగైరా సామాజికమాధ్యమాలన్నీ, చదువు పూర్తిగా వంటబట్టక మిడిమిడి జ్ఞానంతో ఒకవైపు, కాస్తో కూస్తో చదివినా నిరుద్యోగ నైరాశ్యంతోమరోవైపు, కునారిల్లుతున్న యువత పట్ల, ఆ రాళ్ళ కోవలోకి చేరిపోయాయి! వాటి పర్యవసానాలే, నేడు విషవృక్షాలపై, ప్రపంచ నలుమూలలా విస్తరించి, మానవ మనుగడకు పెనుసవాళ్ళు విసురుతున్నాయి. ఫలితం, అంతర్గత ఘర్షణలతోమానవ వినాశనం! నేడు ప్రతి సామాన్యుడి చేతిలోకి స్మార్ట్ ఫోన్ చేరిపోయింది. అందరి ఫోనులోను అతుక్కుపోయిన 'ఆండ్రాయిడు' అనే ఆకతాయి, అనుకోని అనర్థాలకు మూలమై కూర్చుంది! అది అనంతమైన ఆనంద శిఖరాలకు తీసుకు పోయే క్రమంలో, ఆదమరచి ఉంటే అంతే సులువుగా అగాధాలలోకి దారిచూపుతుంది. దీనంతటికి ఉచ్చుల గాలం వేసేది, త్రిశంకుస్వర్గం చూపేది, మరలా అదే వ్యక్తి స్వార్థం, ఆధిపత్యం! కాలక్రమేణ, వార్తా పత్రికలు, చలన చిత్రాలు, టెలిఫోన్లు, రేడియోలు, టివి అనే మాధ్యమాలు సమాచార విప్లవ ఫలాలుగామన ముందుకు వచ్చాయి. వ్యాపార ప్రకటన ఐనా, వ్యక్తిగత సమాచారమైనా పరులకు చేరాలంటే, గతంలో అనేకకష్టనష్టాలతో కూడుకున్న ప్రయాస! నేడది సెల్ ఫోన్ మీటలతో, కంప్యూటర్ బటన్ తో మన చిటికెన వేలుకు క్షణకాలపుసయ్యాట! మొన్నటికి మొన్న, ఇంట్లో ఉండి సెల్ ఫోనుతో పొలంలో ఉన్న మోటార్ ఆన్ చేసుకోవచ్చంటే ఓహోఅనుకున్నాం. నేడు కూడా అదే సెల్ ఫోనుతో ఇంట్లో ఉండి అమాయకులను ఆసరాగా చేసుకొని సమాజంలో అగ్గిరాజెయ్యడం కూడా చూసి సిగ్గుతో తలదించుకుంటున్నాం! పై రెండిటికీ వాడింది టెక్నాలజీనే, కాని లోపించినది మాత్రమేనైతికత,విచక్షణ! అది ఆపదలో ఉన్నవారికి అందించే చేయూతైనా, నిప్పులేనిచోట నింగికి ఎగిసే నీలాపనిందకు ఆజ్యంపోసే అరాచకమైనా కావచ్చు! రెండిటికీ ఒకటే మంత్రం, అదే నేటి సెల్ ఫోను జడల ఊడల్లో జాలువారుతున్న సామాజికమాధ్యమం! వార్తా పత్రికలవంటి ప్రింట్ మీడియాలో వచ్చే వార్తలతో పోలిస్తే, పైన తెలిపిన సెల్ ఫోను ఆధారిత సామాజికమాధ్యమాల్లో, మనిషి మనిషికి మార్పులు చెంది చక్కర్లు కొట్టే వార్తల్లోని విశ్వసనీయత మూడింతలు మృగ్యం! విలేకరులువ్యయప్రయాసలతో సేకరించే విలువైన, విశ్వసనీయమైన సమాచారం, కనీసం ఇ-పేపరులోనైనా చదివే అలవాటునుయువతకు అలవరచాలి! తద్వారా విజ్ఞానం, విలువలు అలవడతాయి! గతంలో నైరాస్యపు యువత నాడూ, సినిమాలు, డిటెక్టివ్ నవలలు, సినిమాపత్రికలకు అతుక్కుపోయినాగాని, వాటిప్రభావం కొద్దిమందికే పరిమితమయ్యేది. పైగా గుడ్డులో మెల్లలా కాస్తో కూస్తో అక్షర జ్ఞానాన్ని అంటించేవవి. కానీ నేడుఅందుకు పూర్తి భిన్నంగా, వికృత ఫలితం విస్తరించేవరకు పసికట్టలేని రూపాల్లో ఈ మాధ్యమాల ప్రభావం, అందరిమస్తిష్కాలను కల్లోలపరుస్తూ, ఏకకాలంలో అవేమీ తెలీని సామాన్యుల జీవితాలను సైతం అతలాకుతలం చేసేస్తున్నాయి! జిజ్ఞాసను పెంచే పరుల వ్యక్తిగత సమాచారాన్ని దొంగచాటుగానైనా గాని తస్కరించి మరీ చూసేయాలనే వెర్రివ్యామోహంప్రతివారిలోను ప్రబలిపోయింది. ఇక్కడే వ్యక్తి స్వార్థం, యువత బలహీనతనలను సొమ్ముచేసు కొనే క్రమంలో, ఈసామాజికమాధ్యమాలు వేదికగా, నైతికవిలువలను కాలరాసి మరీ వెర్రిపుంతలు త్రొక్కుతుంది. అది శీలం అశ్లీలాల మధ్య ఉన్నవిచక్షణ అనే అడ్డుపొరలను నిర్లజ్జగా చెరుపుతూ వస్తుంది. పైన ఉదహరించినట్లు, ఆధునిక ఆవిష్కరణలన్నీ, ప్రథమ పార్శ్వంలో, మానవుల మెరుగైన జీవన విధానానికేనిర్దేశించబడ్డాయి. ప్రజలను పసివయసునుండి ఉత్తములుగా తీర్చిదిద్దడం ప్రభుత్వాల ప్రథమ కర్తవ్యం. అదివిస్మరించిననాడు సమాజంలో స్వార్థపరులు ప్రభలిపోతారు. ఉత్తములెపుడూ మంచిని వెదికే ప్రయత్నం చేస్తే, దుష్టులుదుర్మార్గానికే అలవాటుపడతారనేది నానుడి. పై ప్రయత్నంలో ప్రభుత్వాలు విఫలమైతే, సమాజం, ఈ రెండోరకంతోనిండిపోయి, అలనాటి అటవిక సంస్కృతికి ఆలవాలవౌతుంది. కొండొకచో ప్రభుత్వాలను నడిపే పార్టీలే అటువంటిఅనాగరిక మాధ్యమాలను నడిపే స్థాయికి జారిపోతున్నాయి! ఈ విపరీత ధోరణి, మరింత ఆందోళన కలిగించే పరిణామం! దాని ఛాయలే నేటి ఈ విచ్చలవిడి అనాగరిక సమాజంలో కానవస్తున్న వరుస అరాచకాలు. దానికి స్వార్థపరుల చేతికిచిక్కిన ఆధునిక సమాచార మాధ్యమాలు ఆజ్యం పోస్తున్నాయి. నేనెందుకు తీసుకుపోవాలనే ధోరణిలో, అదే తరహా వారిచేత అయాచితంగా చేరిన నేటి సామాజిక మాధ్యమాల విషపు జడలు సమాజపు నలుమూలలకు శరవేగంగావిస్తరిస్తున్నా, అడ్డుకొనే వారే కరువైనారు. విలువలున్న కొద్దిమంది ఆవేదనకూడా అరణ్యరోదనగానే మిగిలిపోతుంది. ఉదయం లేచింది మొదలు రాత్రి పడుకొనేవరకు, పసి పిల్లల నుండి పండు ముసలి వరకు, ఈ సెల్ ఫోను ఆధారితసామాజిక మాధ్యాల వేదికగా జరిగే వికృత క్రీడలో అందరూ పావులైపోతున్నారు. దున్నపోతు ఈనిందని ఏ ఆకతాయిఐనా పోస్టు పెడితే, దాన్ని చిలవలు పలవలు చేసి, ఏందూడ అని, ఏంరంగు అని, కొమ్ములున్నాయా అని, పళ్ళుఉన్నాయా అని వీర లెవెల్లో తమ తమ ఉత్సాహాన్ని వేనోళ్లా చాటుకొనేవారు కోకొల్లలు, తప్పిస్తే ఒక్కరుకూడా- దున్నపోతేమిటి, ఈనడమేమిటి అని, ఆ అసహజ ప్రచారానికి ఫుల్ స్టాపు పెట్టేవారే లేరు! ఈక్రమంలో పెరిగిపోతున్నటీనేజీ అకృత్యాలు, కులాలు మతాల మధ్య చెలరేగుతున్న విష జ్వాలలు, రాజకీయ ప్రత్యర్థుల వికృత ప్రచారాలు, రాజకీయ పార్టీలు ఓటర్లకు వేస్తున్న గాలాలు, మసిపూసి చేస్తున్న తాయిలాల మారేడు కాయలు, అన్నిటికీ పుణ్యంకట్టుకోవడానికి ప్రధాన భూమిక ఈ మాయాజాలపు సామాజిక మాధ్యమానిదే! మొన్నటి కోనసీమ విధ్వంశం కేవలం ఓ ఇరవై వాట్సాప్ గ్రూపుల ఆకతాయిలదే అని దర్యాప్తు సంస్థలు తేల్చినపుడు, సంఘ విద్రోహుల వలలో సామాన్యులు సైతం ఎంతగా చిక్కుకుపోతున్నారోకదా..అని మూగగా రోధించే సమయం! సభ్యసమాజంలో ఈ విషపు సంస్కృతి చొరబడటానికి అంతగా దోహద పడిన ఈ సామాజిక మాధ్యమాల విషపు కోరలుమున్ముందు ఎంతవరకు విస్తరిస్తాయో అనే ఆదోళన ఆకాశాన్నంటేలా ఉంది. ప్రపంచంలోనే రెండవ స్థానంలో ఉన్న ఈ దేశపు చైనా మేడ్ సెల్ ఫోనులు, అంతర్జాల వినియోగదారులు, అతి త్వరలోనేమొదటి స్థానానికి ఎగబాకే ఉత్సాహం, అదే ఆండ్రాయుడు సెల్ ఫోనుని తయారుకూడా చేయలేని అచేతనత్వపుఅజ్ఞానం, ఏరకం అభివృద్ధికి సంకేతమో తెలియక తలలు పట్టుకుంటున్నారు మేధావులు. మరి ఈ ప్రభలుతున్న మహమ్మారికి విరుగుడే లేదా? ప్రతి సమస్యకు పరిష్కారం ఉంటుంది. ముందే తయారుగాఉన్న పరిష్కారాన్ని శోధించడానికి, తరువాత మనముందుకు వచ్చే సమస్య జటిలం కాబోదెపుడూ! తన పౌరులకు గొప్పగానాడు ఉదారంగా ఆయుధాలు ఉంచుకోవడానికి అనుమతించి, గన్ కల్చర్ అలవాటుచేసిన అమెరికా, నేడు దాని వికృతరూపానికి భయపడి నష్టనివారణ చర్యలకు ఉపక్రమించక తప్పలేదు. అలాగే, నిష్టూరమైనాగాని, మన పాలనాయంత్రాంగం ఈ సామాజిక మాధ్యమం మరింత వికృతరూపం దాల్చకముందే నష్టనివారణ చర్యలకు ఉపక్రమించకతప్పదు. ఎన్నో వనరులుండికూడా అవినీతిలో అగ్రభాగాన ఉన్న ఆఫ్రికా దేశాలల్లోని అలసత్వానికి ఇక అంతే లేదు!

మరి భారత దేశంలో సంస్థాగత మార్పులు తేవాలి!

ముందుగా విద్యపై దృష్టి సారించి, స్కూళ్ళ, కాలేజీల్లో హేతుబద్ధమైన నైతికవిలువల బోధనకు పెద్దపీట వేయాలి. విద్యార్థులను కాల్పనిక జగత్తులో, మూఢనమ్మకాల నుండి దూరంగా జరపాలి. అటు తల్లిదండ్రులు, ఇటు విద్యార్థులుకూడా విచక్షణతో మెలగాలి. ప్రభుత్వ చట్టాలు మార్గదర్శకంగా ఉండాలి తప్ప, శిక్షే పరమావధిగా ఉండకూడదు. అపుడేఈ నూతన ఎలక్ట్రానిక్ ఉపకరణాలన్నీ నిర్దేశిత మానవ ప్రయోజనాలకు మాత్రమే వాడే విచక్షణ అలవాటుగామారుతుంది. అడపా దడపా తలవిసిరే సంఘ విద్రోహుల ఆటకట్టించడానికి కఠినచట్టాలెలానూ ఉన్నాయి! మెజారిటీ యూరప్ దేశాలు మరియు జపాన్, తైవాన్, సింగపూర్ వంటి ఆసియా దేశాలు, తమ ప్రజలను ఆదినుండి, కొన్ని ఆదర్శాలు గల బాటలో పయనింపజేసిన పిదప మాత్రమే తమ దేశాలను అభివృద్ధిలో, మానవ విలువలలోఅగ్రభాగాన నిలిచేలా చేయగలిగారు! మార్పు అనివార్యం! దానితో వచ్చే సాంకేతిక ఫలాలను ఆస్వాదించడమూ అనివార్యమే! నేటి యువతే రేపటి భావి భారత నిర్మాతలు! వారు ఎదిగే క్రమం ఋజుమార్గంలో ఉంటేనే ఉత్తమ ఫలితాలుఉద్భవించేది! ఆ సంధికాలంలో ప్రభుత్వాలు, తమ పౌరులకు విజ్ఞతతోకూడిన విజ్ఞానాన్ని అందించి వారిలో విచక్షణాపరిణతిని పెంపొందించే పనికి చిత్తశుద్ధితో ఉపక్రమించాలి, పౌరులు కూడా తమతో బాటు తమ సంతానానికి కూడాబాల్యం నుండి ఇంటా బైటా నైతిక విలువలతో బాటు, సహనం, సౌభ్రాతృత్వం అలవోకగా అలవాటు చేయాలి. అపుడేభారత్ అన్నింటా ప్రథమ స్థానంలో నిలిచేది!




**పొలమూరి ప్రసాదరావు,**
**సామాజిక, పర్యావరణ మరియు సాంకేతిక విషయ నిపుణులు**
**9440147978**


# సుగంధాలు వెదజల్లే 'వాఙ్మయూఖాలు'

'వాఙ్మయూఖాలు' కవితా సంపుటి రచయిత బుడితి రామినాయుడు వివిద కళలకు ఆలవాలమైన 'విజయనగరం' పట్టణానికి చెందినవారు. వాక్ అంటే మాట, మయూఖాలు అంటే కిరణాలు అని అర్థం. మరోలా చెప్పాలంటే జ్ఞానాన్ని ఇచ్చే మాటలు, ప్రకాశవంతమైన మాటలు అని అర్థం. ఈ కవితా సంపుటిలో 8 వచన కవితలు, 6 గేయ కవితలు, 17 పద్య కవితలు మొత్తం 31 కవితలు ఉన్నాయి. ఇది 68 పేజీల కవిత్వపు సుగంధం. ఈ సంపుటిలో ప్రాకృతిక, సామాజిక, సంగీత, సాహిత్య కళా సంబంధాలైన కవితా వస్తువులు నిబిడీకృతమై ఉన్నాయి. 'కాలం గారడి' అనే కవితలో 'కంటికి కనపడకుండా గారడి చేస్తున్నావు/ తెలుసు నాకు తెలుసు/ నీవు కాలానివి! కాలానివి' అంటూ కాలాన్ని ఇంద్రజాలంగా భావిస్తున్నాడు కవి. 'అనుకూలంగా సాగుతావు ప్రతికూలంగా రేగుతావు/ అంతర్జాల మాయాజాలంతో/ అంతర్జాతీయపు హద్దులు చెరిపి/ ఆ మెయిలును అపహసించి/ ఈ-మెయిలును సృష్టించి/ తత్తరపాటు లేక ఉత్తరాల్ని తక్షణమే/ ఖండాంతరాలకు చేరవేసి/ ఖ్యాతిని మూటగట్టుకున్నావు' అంటూ ఎక్కడో విదేశాల్లో ఉంటున్న మా వాళ్ళ కనుల ముందు కనబడుతూ, మాతో సరదాగా మాట్లాడుతున్నావు' అని అంతర్జాల సౌఖ్యాన్ని కవి ప్రశంసిస్తున్నారు. 'కాగితాలు లేకుండానే/ కార్యాలయం పని జరుపుతున్నావు/ డబ్బాలో ఆనవాలు దూర్చితే/ డబ్బులు చెల్లించేస్తున్నావు' అంటూ కంప్యూటర్, ఎటిఎంల వల్ల ప్రజలకు లభిస్తున్న సౌకర్యాన్ని మెచ్చుకుంటాడు కవి. 'నా ఒళ్ళు నాకు బరువుగా చేశావు/ నా శిష్యుడ్ని నా గురువుగా చేశావు' వాహనాలు లేకపోతే జనం ఇల్లు కదలక పోవడాన్ని, ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని తెలుసుకోవాలంటే ఎంత పెద్ద వారైనా పిల్లల్ని ఆశ్రయించక తప్పదని అంటూ నేటి బద్ధకస్తులు, ఇతరులపై వాలే వారిని గూర్చి చెబుతూ కవి ఆశ్చర్యపోతున్నాడు. సామాజిక అంశాలకు సంబంధించిన కవిత 'ఎన్నుకొండి'. ఇందులో పలు రాజకీయ అంశాలను వ్యంగ్యంగా ఎత్తి చూపుతాడు. రాజకీయ నాయకుల దుశ్చర్యలను ఎండగడతాడు. 'ఎన్నుకొండి ఎన్నుకొండి/ నన్ను నా పార్టీని/ ఎన్నడు కనివిని యెరుగని/ ఎన్నెన్నో పనులు చేస్తాం/ బ్రాందీ షాపులన్నిటికీ/ పర్మిట్లు మంజూరు చేస్తాం/ ప్రజారోగ్య రక్షణకై/ భారీగా నిధులిస్తాం/ పొగాకు పంటలకు/ ప్రోత్సాహకాలు ప్రకటిస్తాం/ కేన్సరు ఆసుపత్రుల్ని/ వెనువెంటనే కట్టిస్తాం' అని ఒకవైపు ప్రజల ఆరోగ్యాన్ని కాపాడుతామంటూ, మరోవైపు మందును ఏరులై పారిస్తామని, ఆసుపత్రులు కట్టిస్తామని పాలకులు వింతగా చెప్పడాన్ని తప్పుబడతాడు కవి. 'అయ్యో భారతదేశం' కైతలో రోజూ ఎక్కడో ఒకచోట మహిళలపై అత్యాచారాలు జరగటాన్ని తప్పుబడుతూ కుమిలిపోతాడు కవి. 'అయ్యో భారతదేశం- అత్యాచార ప్రదేశం/ అర్ధరాత్రి కాదు గదా-అపరాహ్ణంలోనైనా/ ఒంటిగ ఆడది వెళితే- తుంటరులకు చిక్కినట్లే' అంటూ మహిళలకు ఎదురవుతున్న అగచాట్లను పూసగుచ్చినట్లు ప్రస్తావిస్తాడు. మూరు?లను, మోసగాళ్లను, రౌడీలను తుద ముట్టించాల్సిన అవసరాన్ని గుర్తు చేస్తారు. 'ఆత్మవంచన' కవితలో ప్రజాస్వామ్య వ్యవస్థలోని డొల్లతనాన్ని బయటపెట్టారు. 'ఓటు చూపి నోటు లాగి/ కుహనా నాయకుల్ని ఎన్నుకొని/ అభివృద్ధి జరగలేదని ఆక్రోశిస్తున్నావు'. నిజాయితీపరుడైన అభ్యర్థిని ఎన్నుకోవడం మానేసి తదనంతరం బాధపడితే ఏమి లాభం? అని కవి జనాన్ని ప్రశ్నిస్తాడు. 'పేరు చివర కులం పేరు తగిలించి/ గొప్పగా ప్రచారం చేసుకుంటూ/ కుల వివక్షకు గురి అవుతున్నానని/ కుయ్యో మొర్రో అంటున్నావు' ఈ వాక్యాలు అణగారిన వర్గాలను ఉద్దేశించి కవి అన్నట్లుంది. కానీ ఇవి సబబు అయిన పలుకులు కావు. ఎందుకంటే వీరు పేరులో కులం తెలిసేలా పేరు చివరన చిహ్నాలు ఉంచడమనేది తమ అస్తిత్వాలను కాపాడుకునే క్రమంగానే భావించాలి.

# అనునిత్యం ప్రజల కోసం, ప్రజల కొరకు కార్యక్రమంలో ప్రజల నుంచి విశేష స్పందన పొందుతున్న బూర్గంపాడు జడ్పీటిసి కామిరెడ్డి శ్రీలత



బూర్గంపాడు (ప్రజా పాలన.) భద్రాద్రి కొత్తగూడెం జిల్లా బూర్గంపాడు మండలం లో 7వ రోజు అనునిత్యం ప్రజలకు కొరకు కార్యక్రమంలో భాగంగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్ %డ% పినపాక శాసనసభ్యులు %డ% భద్రాద్రి కొత్తగూడెం జిల్లా బిఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు శ్రీ రేగా కాంతారావు ఆదేశాల మేరకు సారపాక గ్రామపంచాయతీ పరిధిలోని ఒడియా క్యాంప్, సాయిబాబా గుడి, ఏరియాలలో... బూర్గంపాడు మండల జడ్పిటిసి కామిరెడ్డి శ్రీలత ,విస్తృతంగా పర్యటించారు ఉదయం 6 గంటల నుంచి కాలనీలలో పర్యటించి సమస్యలను ప్రజల ద్వారా గుర్తించారు త్రాగునీరు డ్రైనేజీ రహదారులు విద్యుత్ స్తంభాలు ఏర్పాటు ప్రజలు జెడ్పిటిసి దృష్టికి తీసుకువెళ్లారు. సమస్యల పరిష్కారం దిశగా సంబంధిత అధికారులతో జడ్పిటిసి కామిరెడ్డి శ్రీలత మాట్లాడుతూ సమస్యలను త్వరితగతిన పూర్తి చేయాలని ఆమె అధికారులను కోరారు. పినపాక నియోజకవర్గంలోని అన్ని గ్రామాలలో మౌలిక సదుపాయాల కల్పనకు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్ శ్రీ రేగా కాంతారావు ప్రత్యేక కృషి చేస్తున్నారన్నారని నియోజవర్గంలో మిగిలిపోయినటువంటి అభివృద్ధి కార్యక్రమాలను శ్రీ రేగా కాంతారావు కృషితో కోట్లాది రూపాయల నిధులు మంజూరు వెచ్చించి అభివృద్ధి చేస్తున్నారని , అనేక గ్రామాలకు సిసి రోడ్లు ,బీటి రోడ్ల నిర్మాణం, కల్వర్టులు బ్రిడ్జిలు ఏర్పాటు చేయడం జరిగిందన్నారు., ప్రజల దగ్గరికి వెళ్లి వారితో కాసేపు ముచ్చటించి వారి నుంచి తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్మాత్మగా అమలు చేస్తున్న సంక్షేమ అభివృద్ధి పథకాల గురించి అడిగి తెలుసుకున్నారు. గ్రామాలలో ఎదుర్కొంటున్న సమస్యలను తన దృష్టికి తీసుకువస్తే తక్షణవే ప్రభుత్వం పని చేస్తుందన్నారు. ప్రజల అభివృద్ధి కోసమే నిరంతరం పనిచేస్తున్న తెలంగాణ ప్రభుత్వానికి ప్రతి ఒక్కరు అండగా ఉండాలని ఆమె అన్నారు, గ్రామాల అభివృద్ధి ప్రభుత్వ లక్ష్యమని మిషన్ భగీరథ ద్వారా తాగునీరు, ప్రభుత్వం అందిస్తుందని అన్నారు .రైతుబంధు ,రైతు బీమా, లాంటి పథకాలు అమలు చేయడం జరుగుతుం దన్నారు. భారతదేశంలో మరే రాష్ట్రంలో లేనివిధంగా తెలంగాణ రాష్ట్రంలో అన్ని రంగాలకు 24 గంటల పాటు నాణ్యమైన విద్యుత్ సరఫరా అవుతుందని వారు అన్నారుఈ కార్యక్రమంలో మండల వర్కింగ్ ప్రెసిడెంట్ జలగం జగదీష్ గారు, బిఆర్ఎస్ పార్టీ టౌన్ ప్రెసిడెంట్ కొనకంచి శ్రీనివాసరావు, వర్కింగ్ ప్రెసిడెంట్ బాలి శ్రీహరి, ప్రధాన కార్యదర్శి తిరుపతి ఏసోబు, బిఆర్ స్ పార్టీ సినియర్ నాయకులు బెల్లంకొండ రామరావు , ప్రధాన కార్యదర్శి భూక్య చిరంజీవి, నట్టు అంజనేయులు బిఆర్ స్ పార్టీ నాయకులు బెజ్జంకి కనక చారి , మాజీ ఎంపీటీసీ బిక్షపతి మండల మహిళా అధ్యక్షురాలు లలిత, మాజీ ఎంపిటిసి దాసరి వెంకటరమణ నక్క రమాదేవి, చుక్కపల్లి బాలాజీ, సాయిబాబా , బెబ్బులి చిరంజీవి,కాకాని రాంబాబు,నాగ, అరుణ్ ప్రసాద్,పంగి సురేష్, నాగ్ రవి నాగ్ సురేష్, అశోక్, ధారా నరసింహారావు, రెడ్డి పోగు రవి, రమేష్, నాయకులు భూక్య కృష్ణ, , అజయ్,వేణు, రాజేష్, జానీ, మహేష్, బలరాం, ఆకాష్, మహేష్, రమేష్, సందీప్పలువురు అధికారులు, స్థానిక ప్రజాప్రతినిధులు పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## సిపిఎస్ ను రద్దు చేసి పాత పెన్షన్లు అమలు చేయాలి

**టీఎస్ యుటిఎఫ్ జిల్లా కోశాధికారి వల్లం కొండ రాంబాబు**



బోనకల్ ,నవంబర్ 2 ప్రజాపాలన ప్రతినిధి: కేంద్ర ప్రభుత్వం ఆమోదించిన జాతీయ విద్యా విధానం దేశ సమైక్యతకు, రాజ్యాంగ విలువలకు ప్రమాదమని దాన్ని విరమించుకోవాలని తెలంగాణ రాష్ట్ర ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ ఖమ్మం జిల్లా కోశాధికారి వల్లంకొండ రాంబాబు డిమాండ్ చేశారు. స్థానిక ఎం ఆర్ సి కార్యాలయంలో టీఎస్ యుటిఎఫ్ మండలాధ్యక్షుడు బి ప్రీతం అధ్యక్షతన జరిగిన మండల స్థాయి కాంప్లెక్స్ కమిటీల ఎన్నిక కార్యక్రమంలో రాంబాబు మాట్లాడుతూ దేశ లౌకిక, ఫెడరల్ విధానాన్ని దెబ్బతీసే ఎన్ ఈ పి ప్రమాదకరం అన్నారు. సిపిఎస్ ని రద్దుచేసి పాతపెన్షన్ అమలు చేయాలన్నారు. దేశమంతా ఒకే విధానం అమలు చేయాలని చూస్తున్న కేంద్ర పాలకులు ఒకే పెన్షన్ విధానం ఎందుకు అమలు చేయరని ప్రశ్నించారు.అదేవిధంగా సీఎం హామీ ఇచ్చిన విధంగా ఉపాధ్యాయుల బదిలీలు, ప్రమోషన్లు, నియామకాలు చేపట్టాలన్నారు. గత మూడు విడతలుగా బకాయి ఉన్న కరువు భత్యం చెల్లించాలని, పెండింగ్లో ఉన్న ఎరియర్ బిల్స్ విడుదల చేయాలని, జిపిఎఫ్, టీఎస్ జిఎల్ఐ, రిటైర్మెంట్ బెనిఫిట్స్ చెల్లింపులో జాప్యాన్ని నివారించాలని కోరారు.

కాంప్లెక్స్ కమిటీ ల ఎన్నిక......

కాంప్లెక్స్ కమిటీ ఎన్నికల్లో బోనకల్ స్కూల్ కాంప్లెక్స్ కన్వీనర్ గా పి. గోపాలరావు ,కో కన్వీనర్లుగా డి అనిత, ఎంవీ చెన్నారావు, జానకిపురం కాంప్లెక్స్ కన్వీనర్ గా ఎం, నారాయణ, కో కన్వీనర్లుగా జి శ్రీనివాస్ ,వి నాగమణి, కలకోట కాంప్లెక్స్ కన్వీనర్ గా వీ. మురళి, కో కన్వీనర్లుగా లవకుశ, నసీమా సుల్తానా ఎన్నికయ్యారు. ఈ కార్యక్రమంలో టీఎస్ యుటిఎఫ్ మండల ప్రధాన కార్యదర్శి రామకృష్ణ, మండల కమిటీ సభ్యులు ఏ పుల్లారావు, బి సౌభాగ్య లక్ష్మి పి. నరసింహారావు, సదా బాబు, ఉపాధ్యాయులు రంగారావు ,సురేష్, అరుణకుమారి, పద్మావతి, పద్మలత తదితరులు పాల్గొన్నారు.

## ఆపన్నహస్తం కోసం ఎదురుచూపు



జన్నారం, నవంబర్ 01, ప్రజాపాలన: మంచిర్యాల జిల్లా జన్నారం మండలం పోన్కల్ గ్రామానికి చెందిన కోడిపెల్లి శ్రీనివాస్ (45) "వృత్తి " కూలి" పనిచేస్తూ జీవించేవారని, ఇటివల ఆరోగ్యం బాగా లేక వట శ్రీనివాస్ పరిస్థితి విషమంగా ఉంది. ప్రస్తుతం నిర్మల్ జిల్లా ఓ ప్రైవేటు ఆసుపత్రిలో చికిత్స పొందుతూ అపన్నహస్తం కోసం ఎదురుచూస్తూన్నారు. ఆసుపత్రి చికిత్స కోసం పోన్కల్ గ్రామ కమిటీ ఆధ్వర్యంలో కొంతవరకు ఆర్థిక సహాయం చేశామని స్థానిక గ్రామ అధ్యక్షుడు మర్రిపల్లి అంజయ్య తెలిపారు. చికిత్సకు ఎక్కువ డబ్బులు ఖర్చవుతుందని అసుపత్రి వైద్యులు తెలిపారన్నారు. డెలీకూలి పనిచేసి తన కుటుంబాన్ని పోషించుకునే వారన్నారు. చికిత్స పొందుతున్న శ్రీనివాస్ అత్యంత నిరుపేద కుటుంబం దయచేసి ఈ నిరుపేద కుటుంబాన్ని ఆదుకొని,ఎవరైనా దాతలు ఉంటే ఆదుకోగలరు, గూగుల్ పే ఫోన్ పే, 7659035087 ద్వారా నిరుపేద కుటుంబాన్ని మీ యొక్క ఆర్థిక సహాయం అందించగలరని కోరుతున్నారు.

## ఆర్థిక సాయం అందజేత



చేవెళ్ల నియోజకవర్గం (బ్యూరో)ప్రజా పాలన రంగారెడ్డి జిల్లా చేవెళ్ల నియోజకవర్గం చేవెళ్ల మండలం తల్లారం గ్రామానికి చెందిన వ్యక్తి ని చేవెళ్ల నియోజకవర్గం సీనియర్ నాయకులు సున్నపు వసంతం కలవడం జరిగింది. మంగళవారం మండల పరిధిలోని తల్లారం గ్రామానికి వెళ్లి బాదీత కుటుంబాన్ని ఓదార్చ కుటుంబ సభ్యులకు రూ.10 వేలు ఆర్థిక సాయం అందజేశారు. విద్యుత్ అధికారుల నిర్లక్ష్యంతో నిండు ప్రాణం బలయిందని. ప్రభుత్వం వెంటనే మృతి ని కుటుంబానికి రూ.10 లక్షల ఎక్స్ గ్రేషియా అందించాలని అన్నారు. కుటుంబ సభ్యుల్లో ఒకరికి ప్రభుత్వ ఉద్యోగం ఇవ్వాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో చేవెళ్ల సహకార సంఘం అధ్యక్షులు దేవర వెంకటరెడ్డి, మండల పార్టీ అధ్యక్షుడు వీరేందర్ రెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శి యాలాల మహేశ్వర్ రెడ్డి, ఎంపీటీసీ గుండాల రాములు, మాజీ ఎంపీటీసీ పెంటయ్య గౌడ్, తలారం సంజీవ, నవీన్, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు,

## అటవీశాఖ అధికారుల నుంచి మాకు రక్షణ కల్పించాలని తహసిల్దార్ కార్యాలయం ఎదుట బైఠాయించిన ఆదివాసీ గిరిజన పోడు భూమి బిడ్డలు



బూర్గంపాడు (ప్రజా పాలన):భద్రాద్రి జిల్లా బూర్గంపహడ్ మండల పరిధిలో గల బుడ్డగుడెం గ్రామంలో గల మా గిరిజనుల భుములు లాక్కునేందుకు అటవీశాఖ అధికారులు కంకణం కట్టుకున్నారని ఈ క్రమంలో నిన్న సోమవారం ఉదయం మాకు ఎటువంటి నోటీసులు ఇవ్వకుండా హక్కుల నిర్ధారణ కుడా జరగకుండా మేము సేద్యం చేస్తున్న భూములలోకి వచ్చి మహిళలు అని కూడా చూడకుండా విచక్షణారహితంగా అటవీశాఖ అధికారులు కొట్టారని అటవీశాఖ అధికారుల పై చర్యలు తీసుకోవాలని మా భూమి మాకు సాగు చేసేందుకు పట్టాలు చేసి ఇవ్వాలని తహసిల్దార్ కార్యాలయం ఎదుట బైఠాయించిన ఆదివాసీ గిరిజన బిడ్డలు.వెంటనే స్పందించిన స్థానిక తహశీల్దార్ భగవాన్ రెడ్డి వారి సమస్యని అడిగి తెలుసుకున్నారు వీలైనంత త్వరగా ఇట్టి విషయం ఉన్నతాధికారుల దృష్టికి తీసుకు వెళ్లి దర్యాప్తు చెసి న్యాయపరంగా,న్యాయం చేందుకు కృషి చేస్తానని అప్పటి వరకు గొడవలకు వెళ్లి ఇబ్బందులు పడిద్దని ఆయన వారికి బదులిచ్చారు తహసిల్దార్ భగవాన్ రెడ్డి తో పాటు స్థానిక ఎస్సై పి.సంతోష్ ఉన్నారు.ఇట్టి కార్యక్రమంలో ఆదివాసీ సేన జిల్లా కన్వీనర్ ఉకే రవి మరియు సీపీఎం బూర్గంపాడు మండల అధ్యక్షులు బత్తుల వెంకటేశ్వర్లు,మీడియం పుల్లయ్య,సొడే రాజు,మీడియం శ్రీను,సోడే వీరభద్రం,కృష్ణ,కాంచన, మడకం రాజారావు మరియు పలువురు ఆదివాసీ నాయకులు,ఆదివాసీ గిరిజన బిడ్డలు తదితరులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు .

## కేంద్ర ప్రభుత్వం పెంచిన పెట్రోల్ ,డీజిల్, వంట గ్యాస్ ధరలను తగ్గించాలని మణుగూరులో కదం తొక్కిన బిఆర్ఎస్ మహిలా నారీమణులు




మణుగూరు (ప్రజా పాలన.)కేంద్ర ప్రభుత్వం పెంచుతున్న నిత్యవసర వస్తువులు వంటగ్యాస్ ,ధరలకు వ్యతిరేకంగా మణుగూరు పట్టణంలో బి ఆర్ఎస్ పార్టీ మహిళా నాయకుల కార్యకర్తల ఆధ్వర్యంలో నిరసన ర్యాలీ ఈరోజు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మణుగూరు మండలంలోని బి ఆర్ ఎస్ పార్టీ కార్యాలయము నుంచి డాక్టర్ బి. ఆర్ అంబేద్కర్ సెంటర్ వరకు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్ శాసనసభ సభ్యులు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా బి ఆర్ ఎస్ పార్టీ అధ్యక్షులు రేగాకాంతారావు ఆదేశాల మేరకు ర్యాలీ నిర్వహించారు.ఈ కార్యక్రమంలో బూర్గంపాడు మండలం జడ్పీటీసీ శ్రీమతి కామిరెడ్డి శ్రీలత మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం ప్రజలపై మోపుతున్న నిత్యవసర వస్తువులు వంటగ్యాసులు ,పెట్రోల్, డీజిల్ ధరలను తగ్గించాలని డిమాండ్ చేశారు. వంట గ్యాస్, నిత్యవసర వస్తువులు డీజిల్, పెట్రోల్ ధరలను బిజెపి పార్టీ పెంచుతుందని విమర్శించారు .పెంచిన వంట గ్యాస్ ధరను వెంటనే తగ్గించాలని డిమాండ్ చేశారు , రాష్ట్ర మహిళలను గృహినిలను రోడ్డున పడేసిన ఘనత, రోడ్డు మీదకు తెచ్చిన ఘనత కేంద్ర బిజెపి సర్కార్ దేనాని ఆమె ఎద్దేవా చేశారు. .రాష్ట్ర ప్రజలను రోడ్డుపైకి తెచ్చిన ఘనత మోడీ సర్కార్ కి దక్కుతుందన ఆమె అన్నారు., దేశాన్ని కాపాడే శక్తి, ముందుకి నడిపించే శక్తి ,నేడు సీఎం కేసీఆర్ కి మాత్రమే ఉందని సీఎం కేసీఆర్ తెలంగాణ రాష్ట్రంలో మహిలల కోసం చేపడుతున్న అన్ని రకాల అభివృద్ధి కార్యక్రమాలను గుర్తు చేశారు. కేంద్ర ప్రభుత్వానికి వ్యతిరేకంగా పెంచిన వంట గ్యాస్ ధరలను తగ్గించాలని నిరసనలు చేపట్టారు .కేంద్ర ప్రభుత్వం పెంచుతున్న ధరలకు మధ్యతరగతి కుటుంబాలు చాలా కష్టపడుతున్నాయని వివరించారు .ఈ కార్యక్రమంలో, అశ్వాపురం జడ్పిటిసి సూది రెడ్డి సులక్షణ, బూర్గంపాడు మండలం జడ్పిటిసి కామిరెడ్డి శ్రీలత బూర్గంపాడు మండలం మహిళ అధ్యక్షురాలు లలిత , మాజీ ఎంపిటిసి దాసరి వెంకటరమణ , మహిళల నాయకులు, మహిళ కార్యకర్తలు, మహిళ మండలి విభాగము, తాడిపర్తి సుధారాణి , స్థానిక మహిళలు పాల్గొని ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేసారు.

## అగ్రి పాలిటెక్నిక్ విద్యార్థుల క్షేత్ర సందర్శన



మధిర రూరల్ నవంబర్ 1(ప్రజా పాలన ప్రతినిధి): మధిర వ్యవసాయ పరిశోధన స్థానంలోని వ్యవసాయ పాలిటెక్నిక్ కళాశాలలో డిప్లమా కోర్స్ చదువుతున్న విద్యార్థులు మంగళవారం క్షేత్ర సందర్శన చేశారు. వ్యవసాయ యాజమాన్య భాగస్వామ్య అధ్యయనంలో భాగంగా మండల పరిధిలోని మాటూరు, మాటూరు పేట గ్రామంలో రైతులు పండిస్తున్న వరి, ప్రతి, మిరప తదితర పంటలను పరిశీలించి రైతుల వద్ద నుంచి వివరాలు సేకరించారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ సీనియర్ శాస్త్రవేత్త డాక్టర్ కె రుక్మిణి దేవి క్షేత్ర స్థాయిలో పంటల గురించి విద్యార్థులకు అవగాహన కల్పించారు. తరగతి గదిలో నేర్చుకున్న విషయాలను పంట పొలాల్లో ఏ విధంగా పాటించాలి. దానికి కావలసిన మెలకువలను తెలియజేశారు. క్షేత్ర సందర్శన చేసిన వారిలో పరిశోధన స్థానం శాస్త్రవేత్తలు డాక్టర్ జి వేణుగోపాల్, కె నాగ స్వాతి, ఏవో పరేష్ కుమార్, రైతులు పుల్లయ్య, కృష్ణ వ్యవసాయ పాలిటెక్నిక్ కళాశాల విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.

## ఓటమి భయంతోనే టిఆర్ఎస్ దాడులు

**రాష్ట్రీయ రహదారిపై బిజెపి రాస్తారోకో**



ఆసిఫాబాద్ జిల్లా నవంబర్ 01 (ప్రజాపాలన, ప్రతినిధి) : మునుగోడు ఉప ఎన్నికలో టిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి ఓడిపోతాడననే భయంతో బిజెపి ఎమ్మెల్యే ఈటల రాజేందర్ పై టిఆర్ఎస్ పార్టీ గుండాలు దాడులు చేస్తున్నారని బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి కోట్నాక విజయ్ కుమార్ పేర్కొన్నారు. మంగళవారం మునుగోడు నియోజకవర్గంలో ఎమ్మెల్యే ఈటెల రాజేందర్ పై చేసిన దాడిని ఖండిస్తూ జిల్లా కేంద్రంలోని రాష్ట్రీయ రహదారిపై బిజెపి పార్టీ ఆధ్వర్యంలో రాస్తారోకో నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఉప ఎన్నికల్లో టిఆర్ఎస్ ఓడిపోతుందన్న ఆక్రోషంలో బిజెపి నాయకులు, కార్యకర్తలపై, దాడులు చేస్తున్నారని ఎన్నికల్లో టిఆర్ఎస్ ఏన్ని కుట్రలు చేసిన ప్రజలు బిజెపికే పట్టం కడతారని స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు మురళి, శ్రవణ్ గౌడ్,సత్యనారాయణ, కార్తీక్,తిరుపతి, వెంకన్న,నాయకులు పాల్గొన్నారు.

## న్యాక్ అందిస్తున్న వృత్తి నైపుణ్య శిక్షణా తరగతులను సద్వినియోగం చేసుకోవాలి

**లైన్స్ క్లబ్ జోనల్ చైర్మన్ మల్లాది వాసు**



మధిర అక్టోబర్ 30 ప్రజా పాలన ప్రతినిధి :మండలం పరిధిలో మాటూరు గ్రామంలో న్యాక్ సంస్థ అందిస్తున్న వృత్తి నైపుణ్య శిక్షణా తరగతులను ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని టిఆర్ఎస్ జిల్లా నాయకులు కౌన్సిలర్ లైన్స్ క్లబ్ జోనల్ చైర్మన్ మల్లాది వాసు పేర్కొన్నారు. ఆదివారం మండలంలోని మాటూరు గ్రామంలోని రైతు వేదికలో న్యాక్ ద్వారా శిక్షణ పొందిన కార్మికులకు యూనిఫామ్, హెల్మెట్, నోట పుస్తకాలను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన మల్లాది వాసు మాట్లాడుతూ వ్యవసాయ ఆధారిత ప్రాంతమైన మధిర మండలంలో వివిధ రంగాల్లో పనిచేసే కార్మికులకు, మహిళలకు న్యాక్ సంస్థ ఉచితంగా వృత్తి నైపుణ్యంపై శిక్షణ అందించడం అభినందనీయమన్నారు. ఈ శిక్షణా తరగతులను ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకొని కార్మిక శాఖ ద్వారా అందే సంక్షేమ పథకాలను పొందాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో న్యాక్ బాధ్యులు వెంకటకృష్ణ, పవిత్ర ఎంపీటీసీ అడపా వెంకటేశ్వరరావు, మేడిశెట్టి నాగేశ్వరావు టిఆర్ఎస్ గ్రామ శాఖ అధ్యక్షులు కోటేశ్వరావు తదితరులు పాల్గొన్నారు.

## మరమ్మత్తులకు నోసుకొని బోరు



మధిర నవంబర్ 1 (ప్రజా పాలన ప్రతినిధి) పట్టణంలోని లడక బజారు ప్రజలకు తాగునీరు అందించే బోరు గత నాలుగేళ్లుగా మరమ్మత్తులకు నోచుకోలేదు. అనేకసార్లు ఆ ప్రాంత ప్రజలు అధికారులు దృష్టికి తీసుకెళ్లిన బోరును మరమ్మత్తు చేసేవారు కరువయ్యారు. లడక బజారులోని ప్రజలు తాగునీటికి ఇబ్బందులు పడుతున్నారని గ్రహించి గతంలో మాజీ వార్డు కౌన్సిలర్ పంతంగి నాగయ్య ఇంటి సమీపంలో బోరు ఏర్పాటు చేశారు. గత నాలుగు సంవత్సరాలుగా బోరు పాడే ఆ ప్రాంత ప్రజలు ఇబ్బందులు పడుతున్నామన్నారు. ఇటీవల మిషన్ భగీరథ సిబ్బంది పైపులైన పేరుతో రహదారులు తవ్వటంతో మున్సిపల్ పైప్ లైన్ ధ్వంసం అయింది దీంతో ప్రాంతానికి ప్రస్తుతం తాగునీటికి ఇబ్బందులు ఏర్పడ్డాయి. కనీసం బోరు నుండైనా తాగునీరు తెచ్చుకుందామని అనుకున్న ప్రజలకు పాడైపోయిన బోరు దర్శనమిస్తుంది. సంబంధిత అధికారులు జోక్యం చేసుకొని పాడైపోయిన బోరుకు మరమ్మతులు చేయించి తాగు నీటికి ఇబ్బంది లేకుండా చేయాలని ఆ ప్రాంత ప్రజలు కోరుతున్నారు.

## మధ్యాహ్నం ఉపాధ్యాయులు రుచి చూసిన తరువాతే విద్యార్థులకు వడ్డించాలి: జిల్లా విద్యాశాఖ అధికారి..





పాలేరు నవంబర్ 1 ప్రజా పాలన ప్రతినిధి :మన ఊరు మన బడి పనులు శర వేగంగా చేయించేందుకు చర్యలు. ఉపాధ్యాయుడుగా మారిన జిల్లా విద్యాశాఖాధికారి యాదయ్య.ప్రభుత్వ పాఠశాలల్లో మధ్యాహ్నం భోజ నం ను ఉపాధ్యాయులు రుచి చూసిన తరువాతనే విద్యార్థులకు వడ్డించాలని జిల్లా విద్యాశాఖాధికారిఎ యాదయ్య ఆదేశించారు. మండలం లోని కోనాయిగూడెం.కొరట్లగూడెం, అమ్మగూడెం. మోటాపురం గ్రామాల్లోని ప్రభుత్వ పాఠశాలలను మంగళవారం సందర్శించారు. పలు రికార్డులను తనిఖీ చేశారు. మధ్యాహ్నం భోజనం ను రుచి చూశారు. ఉపాధ్యాయుడుగా మారి విద్యార్థులకు పాఠాలు బోధించారు. నేల పై కూర్చుని విద్యార్థుల సామర్థ్యాలను స్వయంగా తెలుసుకున్నారు. కోనాయిగూడెం లో ఉపాధ్యాయురాలు భవాని తన కుమారుడు ను ప్రభుత్వ స్కూల్ లో చేర్పించినందుకు ప్రత్యేకంగా అభినందించారు.


# ప్రజాపాలన

జాతీయ తెలుగు దినపత్రిక తెలుగురాష్ట్రాల్లో విస్తృత పర్చేందుకు మా బిజినెస్ అసోసియేట్స్‌ను మీకు పరిచయం చేస్తున్నాం. దిగువ ఇవ్వబడిన బిజినెస్ అసోసియేట్స్ 'ప్రజాపాలన' జాతీయ తెలుగు దినపత్రికలో వార్తా సంబంధ విషయాల్లో,ప్రకటనలు స్వీకరించేందుకు,ప్రజాపాలన దిన పత్రిక చందా విషయమై ఎప్పుడూ మీకు అందుబాటులో ఉంటారు.

**బిజినెస్ అసోసియేట్స్-టెలిఫోన్ నెంబర్లు**

| | | | | |
|---|---|---|---|---|
| నరోత్తమ్‌రెడ్డి | - | మేడిపల్లి | - | 9346970159 |
| వెంకటస్వామి | - | మంచిర్యాల | - | 9515048103 |
| ఎం. గైబులు | - | వికారాబాద్ | - | 9704570475 |
| టి.రాంబాబు | - | శేర్లింగంపల్లి | - | 6301925113 |
| సత్య కిషోర్ | - | అమీర్‌పేట | - | 6309723472 |
| బోడ మనోహర్ నంద | - | కరీంనగర్ | - | 9492927684 |
| రాజేందర్ ప్రసాద్ | - | ఖమ్మం | - | 7013953536 |
| పి.ఎన్.శ్రీనివాస్ | - | మధిర | - | 9030821362 |
| గంజిగుంట్ల వెంకన్న | - | పాలేరు | - | 9848895405 |
| పసుపులేటి ఈశ్వర్‌తేజ | - | మధిర రూరల్ | - | 6305269141 |
| ఆర్.శ్రీనివాస్ | - | ఎర్రుపాలెం మండలం | - | 8501020885 |
| బుక్య.శ్రీను | - | బోనకల్ | - | 8688810293 |
| సి.మల్లేష్ | - | ఇబ్రహీపట్నం | - | 9618028334 |
| దుంపాల రాజేష్ | - | మేడ్చల్ | - | 9000178307 |
| వై.నర్సింహులు | - | తాండూరు | - | 7207677049 |
| డి.ప్రవీణ్ కుమార్ | - | కొడంగల్ | - | 9866027635 |
| టి.సురేష్ చారీ | - | ఆసిఫాబాద్ | - | 9000983108 |
| డి.భాస్కర్ | - | బెల్లంపల్లి | - | 9440018863 |
| ఐ.నర్సింహయ్య | - | జన్నారం రూరల్ | - | 9493314399 |
| గొట్టె సురేందర్ | - | మంచిర్యాల టౌన్ | - | 9248528680 |
| గొడ్లబాబూరావు | - | తల్లాడ | - | 9848236015 |
| ఎల్.వెంకట్ | - | మందమర్రి | - | 8106891666 |
| మహమ్మద్ హఫీజుద్దీన్ | - | కేతనపల్లి | - | 9701844456 |
| సాయిబాబు | - | భద్రాద్రి కొత్తగూడెం | - | 9603149645 |
| ఎన్.బండయ్య | - | చేవెళ్ల | - | 9959032940 |
| నరేందర్ | - | చేవెళ్ల | - | 9490148304 |
| ఎం.పరమేష్ | - | శంకరపల్లి | - | 7989723793 |
| ఊదిరి మహేష్ | - | చౌటుప్పల్ | - | 9550941419 |


## అంబలపూర్ అంబేద్కర్ సంఘం గ్రామ కమిటీ నియామకం



శంకరపట్నం నవంబర్ 01 ప్రజాపాలన ప్రతినిధి: శంకరపట్నంమండల పరిధిలోని అంబాలపూర్ గ్రామంలో సోమవారం రోజు తెలంగాణ అంబేద్కర్ యువజన సంఘం నూతన గ్రామ శాఖ కార్యవర్గం ను మండల ఇన్చార్జి మెరుగు శ్రీనివాస్ ఆధ్వర్యంలో గ్రామంలో అంబేద్కర్ భవనం వద్ద కాలనీవాసుల నైపద్యంలో ఏకగ్రీవంగా ఎన్నుకున్న కార్యవర్గ సభ్యులు గ్రామ శాఖ అధ్యక్షుడిగా సముద్రాల సంపత్, ఉపాధ్యక్షులుగా సముద్రాల రాయమల్లు, ప్రధాన కార్యదర్శి దామేర సతీష్, కోశాధికారి,మొలుగురి మల్లేష్, ప్రచార కార్యదర్శి, యాట అంజి, సలహాదారుడు సముద్రాల సదానందం,గౌరవ అధ్యక్షులు గాజుల మల్లయ్య, తెలంగాణ అంబేద్కర్ యువజన సంఘం నూతన కార్యవర్గాన్ని ఎన్నిక చేయడం జరిగింది,ఈ కార్యవర్గా ఎన్నికకు సహకరించిన కాలనీవాసులకు కృతజ్ఞతలు తెలుపుతున్న నూతన కమిటీ సభ్యులు ఈ కార్యక్రమంలో ఎం ఎస్ పి ఎస్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ సముద్రాల సంపత్,తాడికల్ గ్రామ శాఖ అధ్యక్షుడు,ఆడెపు ఓడలు, వార్డ్ మెంబర్ దామేర అశోక్, సముద్రాల ప్రవీణ్,బొజ్జ చంద్రమౌళి, సముద్రాల లక్ష్మణ్, సముద్రాల శ్రీనివాస్ మండల నాయకులు మేకల తిరుపతి,తదితర గ్రామ యువకులు సభ్యులు పాల్గొన్నారు.

## పినపాక నియోజకవర్గ అభివృద్ధి రేగాకాంతరావు తోనే సాధ్యం:మండల యూత్ ప్రెసిడెంట్ గోనెల నాని

**మండల అభివృద్ధిలో యువత ముఖ్యభూమిక పోషించాలి.**



బూర్గంపాడు (ప్రజా పాలన. )భద్రాద్రి కొత్తగూడెం జిల్లా బూర్గంపాడు మండల కేంద్రము లోని మార్కెట్ యార్డ్ లో జరిగిన సమావేశం లలో ప్రభుత్వ కార్యక్రమాలు ప్రజల్లోకి తీసుకెళ్లడంలో యువకుల కీలకపాత్ర పోషించాలని , నియోజకవర్గ అభివృద్ధి ఎమ్మెల్యే రేగా కాంతారావు తోనే సాధ్యమని యువత మొత్తం రేగా కాంతారావు అడుగులు అడుగు వేసి ముందుకు సాగాలని యువతకు మండల ఇంచార్జ్ హర్ష నాయుడు సూచించారు... టీఆర్ఎస్ పార్టీ బూర్గంపహాడ్ మండల యువజన అధ్యక్షుడు గోనెల నాని అధ్యక్షతన లో జరిగిన మండల యూత్ కమిటీ సమావేశంలో పినపాక నియోజక యూత్ సభ్యులూ మండల యూత్ అబ్జర్వర్ ఇంచార్జ్ హర్ష నాయుడు పాల్గొన్నారు..ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భవిష్యత్ రోజుల్లో రాజకీయాల్లో యువకులు అన్ని అంశాలపై అవగాహన కలిగి ఉండాలని. గ్రామాల్లో తెలంగాణ ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు ప్రచారం చేయాలన్నారు. తెలంగాణ ప్రభుత్వ విప్, పినపాక ఎమ్మెల్యే, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా టీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు రేగా కాంతారావు పినపాక నియోజకవర్గంలో చేస్తున్న అభివృద్ధిని అందరికి తెలిసేలా గ్రామాల్లో యువత భాధ్యత తీసుకోవాలన్నారు. అదేవిధంగా గ్రామాల్లో నెలకొన్న ప్రజా సమస్యలు గుర్తించి వాటి పరిష్కారానికి కృషి చేయాలనన్నారు. ప్రజాప్రతినిధులు, సీనియర్ నాయకులను కలుపుకొని రాజకీయాలు చేయాలన్నారు. టీఆర్ఎస్ పార్టీలో కష్టపడి పనిచేస్తే పదవులు వస్తాయన్నారు. టీఆర్ఎస్ పార్టీ అన్ని వర్గాల ప్రజలకు సంక్షేమ పథకాలు అమలు చేస్తుందన్నారు. పినపాక నియోజకవర్గం అభివృద్ధి కేవలం ఎమ్మెల్యే రేగా కాంతారావు తోనే సాధ్యమన్నారు. అనంతరం నాని మాట్లాడుతూ నియోజకవర్గంలోనే మన మండలం లో పినపాక నియోజకవర్గం లోనే యూత్ రోల్ మోడల్ గా నిలవాలని పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా గ్రామ యూత్ అధ్యక్షుడిగా కన్నెపిల్ల సతీష్, ప్రధాన కార్యదర్శిగా శ్యామకురి సతీష్, ఉపాధ్యక్షులుగా బర్లకామేశ్వరరావు, కేసుపాక రామకృష్ణ లను గ్రామ యువత ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సమావేశంలో బూర్గంపహాడ్ యూత్ మండల అధ్యక్షులు గోనెల నాని, ప్రధాన కార్యదర్శి యడమ కంటి సుధాకరరెడ్డి , మండల వైస్ ప్రెసిడెంట్ భగవాన్ రెడ్డి ,నియోజకవర్గ యూత్ వర్కింగ్ ప్రెసిడెంట్ చల్ల కోటి పూర్ణ చంద్ర , విద్యార్థి విభాగ నాయకులు వంశీ, మాజీ ఎంపీటీసీ జక్కం సర్వేశ్వరరావు , సారపాక టౌన్ ఉపాధ్యక్షులు చిరంజీవి మండల యూత్ నాయకులు తోకాల సతీష్, కోట రమేష్ ,కేసుపాక మాహేష్, ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## ఘనంగా ఉక్కు మనిషి,సర్దార్ వల్లభాయ్ పటేల్ జయంతి వేడుకలు



బూర్గంపాడు (ప్రజాపాలన. )భద్రాద్రి జిల్లా బూర్గంపహడ్ మండల కేంద్రంలో గల ఎస్.జె.పి.బి.ఎం ప్రభుత్వ జూనియర్ కళాశాల నందు ప్రిన్సిపాల్ చీన్యా ఆధ్వర్యంలో సర్దార్ వల్లభాయ్ పటేల్ జయంతి వేడుకలు ఎన్,ఎస్,ఎస్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమంలో భాగంగా ముందుగా ప్రిన్సిపాల్ చీన్యా సర్దార్ వల్లభాయ్ పటేల్ చిత్ర పటానికి పూలమాల వేసి అనంతరం కొబ్బరికాయ కొట్టి నమస్కరించారు.ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి ప్రిన్సిపాల్ చీన్యా మాట్లాడుతూ సర్దార్ వల్లభాయ్ పటేల్ యెక్క గొప్పతనాన్ని వివరిస్తూ నా హీరో,నా అభిమాని సర్దార్ వల్లభాయ్ పటేలే అని విద్యార్థులు,లెక్చలర్లు అచ్యర్యపోయే విధంగా ప్రిన్సిపాల్ చీన్యా ఆయన గొప్పతనం గురించి ప్రసంగించారు.ఆ నాడు ఆయనే లేకుంటే యన్నడో భారతదేశం ముక్కలయ్యేది అని ఆయన అన్నారు.అనంతరం ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి సీనియర్ అధ్యాపకులు సి.హెచ్ నాగేశ్వరావు మాట్లాడుతూ సర్దార్ వల్లభాయ్ పటేల్ ప్రముఖ స్వాతంత్ర్య యోధుడిగానే కాకుండా స్వాతంత్ర్యానంతరం సంస్థానాలు భారతదేశములో విలీనం కావడానికి గట్టి కృషిచేసి సఫలుడై ప్రముఖుడిగా పేరుపొందారనీ, హైదరాబాద్,జునాగఢ్ లాంటి సంస్థానాలు భారతదేశములో విలీనం చేసిన ఘనత ఇతనికే దక్కుతుందనీ,ఇంగ్లాండులో బారిష్టరు పట్టా పుచ్చుకొని స్వదేశానికి తిరిగివచ్చి దేశంలో జరుగుతున్న జాతీయోద్యమానికి ఆకర్షితుడై బ్రిటీష్ వారికి వ్యతిరేకంగా మహాత్మాగాంధీ నేతృత్వంలో కొనసాగుతున్న స్వాతంత్ర్యోద్యమంలో పాలుపంచుకున్నాడనీ ఆయన అన్నారు.ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి ఎన్,ఎస్,ఎస్ పి.ఓ జీ.శ్రీనివాస్ మాట్లాడుతూ సర్ధార్ వల్లభాయ్ పటేల్ గొప్ప వ్యక్తి అని బార్డోలిలో జరిగిన సత్యాగ్రహానికి నాయకత్వం వహించి విజయవంతం చేయడమే కాకుండా తాను దేశప్రజల దృష్టిని ఆకర్షించాడనీ,బ్రిటీష్ వారికి వ్యతిరేకంగా స్వాతంత్ర్య ఉద్యమంలోనే కాకుండా దేశప్రజల సంక్షేమం కోసం అనేక సాంఘిక ఉద్యమాలను చేపట్టాడనీ ఆయన అన్నారు.ఇట్టి కార్యక్రమంలో విద్యార్థులు సర్ధార్ వల్లభాయ్ పటేల్ బాటలో నడుస్తమని జాతీయ సమైక్యత దినోత్సవ ప్రతిజ్ఞ చేశారు.ఈ కార్యక్రమంలో కళాశాల లెక్చలర్లు సుమన్ కుమార్,డి.శ్రీనివాస్,ముకుందం,సాహితీ,నరేష్,శివ,శ్రీను నాన్ టీచింగ్ సిబ్బంది పాల్గొన్నారు.

## పిల్లలకు నోట్ బుక్స్ పంపిణీ చేసి పెద్ద మనసు చాటుకున్న ఐటీసీ బిఎంఎస్ యూనియన్ అధ్యక్షులు బిజ్జం అశోక్ రెడ్డి



బూర్గంపాడు (ప్రజా పాలన.): నేడు బూర్గంపాడు మండల కేంద్రం లోని శిశు మందిర్ పాఠశాలలో ఐ టి సి - బి ఎం ఎస్ యూనియన్ తరపున ఆఫీన్ టేబుల్ ను వితరణగా ఇవ్వడం జరిగింది.అలాగే ఐ టి సి యాజమాన్యం ద్వారా పిల్లలందరికీ నోట్ బుక్స్ అందించడం జరిగింది. నోట్ బుక్స్ అందించడంలో సహకరించిన ఐటీసీ యాజమాన్యం చంగల్ రావు వారికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేస్తున్నాము. ప్రతి పేద పిల్లవాడు చదువుకోవాలని , పిల్లలందరికీ బిస్కెట్లు అందించిన ఈ కార్యక్రమంలో ఐ టి సి బి ఎం ఎస్ యూనియన్ అధ్యక్షులు బిజ్జం అశోక్ రెడ్డి, యూనియన్ ప్రతినిధులు అక్కెర శ్యాం కుమార్, పాల సంతోష్ రెడ్డి మరియు స్కూల్ యాజమాన్యం నాగ మల్లేశ్వరి పిల్లలు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## జర్నలిస్టుల సమస్యలు పరిష్కరించాలి: అధికారులకు వినతి



ఇబ్రహీంపట్నం నవంబర్ తేదీ 1ప్రజాపాలన ప్రతినిధి.తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం జర్నలిస్టుల సంక్షేమానికై డబుల్ బెడ్రూంలో ఇల్లు కేటాయిస్తామని గత ఎన్నికల్లో హామీని ముఖ్యమంత్రి కెసిఆర్ జర్నలిస్టుల కలలు నెరవేర్చుకోవాలని పత్రికా విలేకరుల సమావేశంలో సమాజంలో జరుగుతున్న సంఘటనపై అనుక్షణం కంటికికునుకు లేకుండా సమాచారాన్ని ప్రజలకు అందజేయడంలో ముందు పాత్ర పోషిస్తున్న జర్నలిస్టులకు ప్రభుత్వం గుర్తించి వారి అవసరాల నిమిత్తం ఇళ్ల స్థలాలను కేటాయించాలని ఇబ్రహీంపట్నం నియోజకవర్గ పత్రికా విలేకరులు రంగారెడ్డి జిల్లా సమీకృత కార్యాలయంలో వినతి పత్రం అందజేయడం జరిగింది. అనంతరం అబ్దుల్లాపూర్మెట్ తాసిల్దార్ కి వినతిపత్రం అందజేయడం జరిగిందిఈకార్యక్రమంలో చెరుకూరి మల్లేష్, బస్వాపురందశరథ, సురేమోని బాబు, పంది స్వామి, దెంది మహేందర్ రెడ్డి, గుండె మోనిరాఘవేందర్, ముచ్చర్ల నగేష్, హనుమంతు సుదర్శన్, పగడాలనరేందర్ రెడ్డి, ఆలంపల్లి సురేష్, తదితరులు పాల్గొన్నారు.

## పేదలకు వరం లాంటిది సీఎం సహాయనిధి: కార్పొరేటర్ రాజేశ్వరి అంజిరెడ్డి



మేడిపల్లి, నవంబర్ 1 (ప్రజాపాలన ప్రతినిధి):పేద ప్రజల పాలిట సీఎం సహాయనిధి వరం లాంటిదని పీర్జాదిగూడ మున్సిపల్ కార్పొరేషన్ 26వ డివిజన్ కార్పొరేటర్ పప్పుల రాజేశ్వరి అంజి రెడ్డి పేర్కొన్నారు. డివిజన్లోని ఎం విజయలక్ష్మీకి సీఎం సహాయ నిధి నుండి మంజూరైన రూ16,500/ చెక్కును లబ్ధిదారులకు అందజేసిన కార్పొరేటర్ పప్పుల రాజేశ్వరి అంజి రెడ్డి.ఈ సందర్భంగా కార్పొరేటర్ పప్పుల రాజేశ్వరి అంజిరెడ్డి మాట్లాడుతూ పేద ప్రజలను ఆర్థికంగా ఆదుకునేందుకు ప్రభుత్వం అనేక పథకాలు అమలు చేస్తుందని తెలిపారు. వైద్య చికిత్స చేసుకోలేక ఆర్థిక ఇబ్బందులు పడుతున్న ఎన్నో పేద కుటుంబాలకు సీఎం సహాయ నిధి ఆసరాగా నిలుస్తుందని,బాధితులు అవసరమైన సమయాల్లో సీఎం సహాయ నిధిని సద్వినియోగపర్చుకోవాలని సూచించారు.

## ఒంగోలు జాతి ఎద్దుల బల ప్రదర్శన పోటీలకు ఏర్పాట్లు

**4 న పోటీలను ప్రారంభించనున్న పాలేరు ఎమ్మెల్యే కందాళ ..**



పాలేరు నవంబర్ 1 ప్రజాపాలన ప్రతినిధి: కార్తీక మాసం సందర్భంగా రాజేశ్వరపురంలో ఒంగోలు జాతి ఎద్దులబల ప్రదర్శన పోటీలను నిర్వహిస్తున్నట్లు నిర్వహాకులు తెలిపారు. మంగళవారం నిర్వహాకులు ఏర్పాట్లు పై సమీక్ష సమావేశంనిర్వహించారు. ఈ సందర్భంగా నిర్వహాకులు మాట్లాడుతూ... ఈ నెల 4 నుంచి 7 వరకు జాతీయ స్థాయిలో ఒంగోలు ఎద్దుల బలప్రదర్శన పాలేరు శాసనసభ్యులు కందాళ ఉపేందర్ రెడ్డి సౌజన్యంతో నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ పోటీలల్లో పాల్గొనే రైతులకు ఉచిత భోజన వసతి కూడ కల్పించినట్లు నిర్వహాకులు తెలిపారు. 4 వ తేదిన పాలేరు ఎమ్మెల్యే కందాళ ఉపేందర్రెడ్డి పోటీలను ప్రారంభించనున్నట్లు తెలిపారు. ఇందుకు సంబంధించి ఏర్పాట్లు ను పూర్తి చేసినట్లు తె లిపారు. -ఈ పోటీలకు సహకరిస్తున్న దాతలకు నిర్వహణ కమిటి ప్రతినిధులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ పోటీలను విజయవంతం చేయాలని.వారు కోరారు. కార్తీక మాసం సందర్భంగా జాతర లో సాంస్కృతికకార్యక్రమాలు నిర్వహించనున్నట్లు తెలిపారు. అదే విధంగా జాతకు వచ్చేభక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా నిర్వహాకులు ఏర్పాట్లు. చేస్తున్నట్లు తెలిపారు.

## ప్రభుత్వ స్థలాన్ని ఆక్రమించి షెడ్డు నిర్మించిన వార్డు మెంబర్

శంకరపట్నం నవంబర్ 01 ప్రజాపాలన ప్రతినిధి:శంకరపట్నం మండలంలోని తాడికల్ గ్రామానికి చెందిన ఆర్ అండ్ బి గెస్ట్ హౌస్ స్థలంలో వార్డ్ మెంబర్ మూల వేద షెడ్డు నిర్మించిందని సామాజిక కార్యకర్త కొరిమి వెంకటస్వామి ఆరోపించారు.ఈ మేరకు కరీంనగర్ జిల్లా కలెక్టర్ ఆర్ వి కర్ణన్ కు వినతిపత్రం అందించారు. ప్రభుత్వ స్థలంలో అందరూ తాత్కాలిక షెడ్డులు నిర్మించారని, కానీ ఈ వార్డు మెంబర్ మూలవేద పక్కా షెడ్డును నిర్మించిందని అయన అన్నారు.దీంతో ప్రజలు అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆయన తెలిపారు. తక్షణమే మూలవేదపై చర్యలు తీసుకొని అక్రమ షెడ్డును తొలగించాలని ఆయన డిమాండ్ చేశారు.

## దోపిడీ లేని సమాజం కోసం ఏఐటీయూసీ పోరాడుతుంది: జిల్లా ప్రధాన కార్యదర్శి ఓరుగంటి యాదయ్య




ఇబ్రహీంపట్నం అక్టోబర్ తేదీ 1ప్రజాపాలన ప్రతినిధి: ఇబ్రహీంపట్నం ఏఐటీయూసీ 3 వ మండల మహాసభకు ముఖ్య అతిథి గా హాజరైనారు. ఏఐటీయూసీ ఆవిర్భవించి 102 సంవత్సరాలు పూర్తి చేసుకొని 103 ఆవిర్భవ దినోత్సవాని పురస్కరించుకొని ఏఐటీయూసీ జెండా ఆవిష్కరణ చేశారు..అనంతరం ఓరుగంటి యాదయ్యా మాట్లాడుతూ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు కార్మిక హక్కులను కాలరాస్తున్నాయని అన్నారు.. కార్మికులు ఐక్య పోరాటాల ద్వారానే కార్మికుల సమస్యలు పరిష్కరించబడుతాయని అన్నారు.. మోడీ అధికారంలోకి వచ్చిన తర్వాత కార్మిక చట్టాలను లేబర్ కోడ్ లు గా మార్చడం ద్వారా యాజమాన్యల దోపిడీ తీవ్రమైందని అన్నారు. కార్మిక హక్కుల కోసం ఏఐటీయూసీ నిరంతరం పోరాడుతుందని అన్నారు.. సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు కావలి నర్సింహా మాట్లాడుతూ కార్మిక హక్కుల కోసం కార్మికులను ఐక్యం చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ మండల కార్యదర్శి పూల యాదయ్య, చంద్రకళ, శివరాల లక్ష్మయ్య తదితరులు పాల్గొన్నారు.అనంతరం ఏఐటీయూసీ నూతన మండల కమిటీ ఎన్నుకున్నారు గౌరవ అధ్యక్షులు గా ఎండి అల్మీదీన్అధ్యక్షులుగా పంది శ్యామేలు, ఉపాధ్యక్షులుగా శివరాల అశోక్, ఎల్. అనంతరెడ్డి ప్రధాన కార్యదర్శి %ఎష్ట్ర%. విజయ్ కుమార్ సహాయ కార్యదర్శులు గా కృష్ణమూర్తి షేకరా లతో పాటు 13 మంది కమిటీ సభ్యులను ఎన్నుకున్నారు.

## రాహుల్ గాంధీతో కలిసి పాదయాత్ర చేసిన కాంగ్రెస్ నేత రాగిడి లక్ష్మారెడ్డి



మేడిపల్లి, నవంబర్ 1 (ప్రజాపాలన ప్రతినిధి): భారత్ జోడో యాత్రలో కాంగ్రెస్ యువ నేత రాహుల్ గాంధీ మరియు టీపీసీసీ అధ్యక్షుడు రేవంత్ రెడ్డి తో కలిసి పాదయాత్ర చేసిన ఉప్పల్ నియోజకవర్గ కాంగ్రెస్ నాయకులు రాగిడి లక్ష్మారెడ్డి. ఈ పాదయాత్రలో పాల్గొన్న రాగిడి లక్ష్మారెడ్డి మాట్లాడుతూ ప్రపంచంలో ఏ నాయకుడు చేయనటువంటి సాహసం రాహుల్ గాంధీ కన్యాకుమారి నుంచి కాశ్మీర్ వరకు 3500 కిలోమీటర్లు, 150 రోజుల పాదయాత్రగా చేసి దేశ ఐక్యతను చాటి కుల,మత బేధాలు లేకుండా అందరం కలిసి మెలసి ఉండాలనే సంకల్పలతో చేస్తున్న ఈ మహా పాదయాత్రకు ప్రజలందరూ బ్రహ్మరథం పడుతు, భావి ప్రధాని యువ కిరణం రాహుల్ గాంధీ అని కొనియాడారు. ఈ యాత్ర ద్వారా కేంద్రంలోనూ, రాష్ట్రంలోనూ కాంగ్రెస్ పార్టీ విజయం సాధిస్తుందని రాగిడి లక్ష్మారెడ్డి ధీమా వ్యక్తం చేశారు.

## మునుగోడు నియోజకవర్గంలో జోరుగా ప్రచారంలో ఇబ్రహీంపట్నం కౌన్సిలర్స్



ఇబ్రహీంపట్నం నవంబర్ తేదీ 1ప్రజాపాలన ప్రతినిధి మునోగోడు నియోజకవర్గం మర్రిగూడ మండలంలో అజిలాపూరం గ్రామంలో తెరాస అభ్యర్థి కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి భారీ మెజారిటీతో గెలిపించలని ఇంటింటికి తిరిగి బొట్టు కార్యక్రమంలో ఇబ్రహీంపట్నం మున్సిపాలిటీ అల్వాల్ వెంకట్ రెడ్డి ఆధ్వర్యంలో మున్సిపాలిటీ వైస్ చేర్మెన్ ఆకుల యాదగిరి సీనియర్ నాయకులు బర్ల జగదీశ్ యాదవ్ మరియు కౌన్సిలర్ లు నల్లబోలు మమత అల్వాల్ జ్యోతి కసరమోని పద్మ నీలం శ్వేత యాచారం సుజాత ముత్యాల లక్ష్మి ప్రసన్న కొంద్రు శ్రీలత బర్ల మంగ భర్తకి జగన్ జర్కొని బాలరాజ్, మంద సుధాకర్, ఎండీ సుల్తాన్, ముఖ్య నాయకులు నల్లబోలు శ్రీనివాస్ రెడ్డి, కసరమోని మల్లేష్ యాదవ్, ముత్యాల చిన్న, కొంద్రు రాంబాబు, యాచారం రవీందర్, పాల్గొన్నారు.

## ఘనంగా చట్ పూజ వేడుకలు



మేడిపల్లి, నవంబర్ 1 (ప్రజాపాలన ప్రతినిధి): ఉప్పల్, రామంతాపూర్ పరిసర ప్రాంతాల్లో నివాసముండే బీహార్, ఉత్తరప్రదేశ్, పశ్చిమబెంగాల్, మరియు జార?ండ్ వాసులు చట్ పూజ పండుగ వేడుకలను ఘనంగా జరుపుకున్నారు. ఉప్పల్ నల్లచెరువు బతుకమ్మ ఘాటు, రామంతాపూర్ చిన్న చెరువు వద్ద మహిళలు ఆదివారం సూర్య అస్తమయంలో పూజ మరియు సోమవారం ఉదయం సూర్య భగవానునికి పూజ కార్యక్రమాలను నిర్వహించారు. రామంతాపూర్ చిన్న చెరువు ప్రాంగణంలో నిర్వహించిన చట్ పూజ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా స్థానిక కార్పొరేటర్ బండారు శ్రీవాణి వెంకట్ రావు పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కార్యనిర్వాహకులు రామ్ ప్రకాష్ గుప్తా, భగవాన్ సింగ్, మంజునాథ్ గుప్తా, సురేష్ సింగ్, అజయ్ శర్మ, కమలేష్ పాండే, రాజీవ్ కుమార్, రాజేష్ శర్మ, ఉప్పల్ బీహార్ అసోసియేషన్ సభ్యులు ప్రభాస్ కుమార్, రవి శంకర్ సింగ్, దిలీప్ కుమార్, ఉత్తమ్ కుమార్ యాదవ్, శేఖర్ సింగ్, సోను, సుప్రీత్ సింగ్, రియాసింగ్, మౌనిక సింగ్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రైవేటు సెక్యూరిటీ గార్డులకు ఉద్యోగ భద్రత కల్పించాలి: సిఐటియు నాయకుల డిమాండ్



బెల్లంపల్లి నవంబర్ 1 ప్రజా పాలన ప్రతినిధి: ప్రైవేట్ సెక్యూరిటీ గార్డులకు ఉద్యోగ భద్రత కల్పించాలని సిఐటియు ఆధ్వర్యంలో మంగళవారం నాడు ప్రైవేటు సెక్యూరిటీ గార్డ్స్ డిమాండ్స్ డే ను పరిగణించారు. ఈ సందర్భంగా సిఐటియు నాయకులు మాట్లాడుతూదేశవ్యాప్తంగా ప్రభుత్వ, ప్రైవేటు సంస్థల్లో పనిచేస్తున్న సెక్యూరిటీ గార్డులకు,వివిధ కంపెనీలలో,సంస్థలల్లో, విధులు నిర్వహిస్తున్న ప్రైవేటు సెక్యూరిగార్డులకు ఉద్యోగ భద్రత కల్పించాలని,ఎనిమిది గంటల పని విధానం అమలు జరపాలని, ప్రైవేట్ సెక్యూరిటీ గార్లకు ఒక ప్రత్యేక వెల్ఫేర్ బోర్డును ఏర్పాటు చేసి, సంక్షేమ కార్యక్రమాలు నిర్వహించాలని డిమాండ్ చేశారు. సిఐటియు ఆధ్వర్యంలో సోమవారం నాడు కొత్తగూడెం కార్పొరేట్ లో ప్లే కార్డ్స్ పట్టుకొని నిరసనతెలియజేశామని,అనంతరం సింగరేణి సెక్యూరిటీ ఎస్ ఓ టు జి ఎం జె, వేణుమాధవ్ కి,లేబర్ ఎన్ఫోర్స్ మెంట్ ఆఫీసర్ శంకరన్ కి వినతి పత్రం అందజేశామని వారు తెలిపారు. ఈ సందర్భంగా సింగరేణి కాంట్రాక్ట్ కార్మికుల సంఘం సిఐటియు రాష్ట్ర ఉపాధ్యక్షులు యర్రగాని కృష్ణయ్య మాట్లాడుతూ కోట్ల రూపాయలు విలువ కలిగిన సంపదకి,సంస్థలకు రక్షణ,భద్రత కై విధులు నిర్వహిస్తున్న ప్రైవేటు సెక్యూరిటీ గార్డులకు రక్షణ లేకుండా పోయిందని ఆవేదన వ్యక్తం చేశారు. దేశవ్యాప్తంగా లక్షలాది మంది నిరుద్యోగులు ప్రైవేట్ సెక్యూరిటీ గార్డులుగా విధులు నిర్వహిస్తున్నారని,వారికి కనీస రక్షణ చర్యలు చేపట్టడం లేదని విమర్శించారు. సిఐటియు అఖిలభారత పిలుపులో భాగంగా దేశవ్యాప్తంగా ప్రైవేట్ సెక్యూరిటీ గాడ్స్ డిమాండ్స్ డే ను నిర్వహిస్తున్నామని తెలిపారు. సింగరేణిలో గత నెలలో డిప్యూటీ చీఫ్ లేబర్ కమిషనర్ సమక్షంలో జేఏసీతో అయిన ఒప్పందంలోని అంశాలు అమలకు తక్షణమే చర్యలు తీసుకోవాలని ఈ సందర్భంగా డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిఐటియు నాయకులు సూరూం ఐలయ్య, జి శ్యాం కుమార్, ఎస్ రామారావు, రాజెంద్రప్రసాద్, గౌస్ పాషా, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## అండర్ డ్రైనేజీ నిర్మాణం కొరకు శంకుస్థాపన చేసిన అదిబట్ల మున్సిపల్ చైర్మన్ కొత్త ఆర్థిక గౌడ్



ఇబ్రహీంపట్నం నవంబర్ తేదీ 1ప్రజాపాలన ప్రతినిధిఆదిభట్ల ముద్దుబిడ్డ తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ సభ్యులు ఇబ్రహీంపట్నం నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ నాయకులు మర్రి నిరంజన్ రెడ్డి ఈ సందర్భంగా మర్రి నిరంజన్ రెడ్డి మాట్లాడుతూ ఆదిభట్ల మున్సిపాలిటీ అభివృద్ధికి భువనగిరి పార్లమెంట్ సభ్యులు కోమటిరెడ్డి వెంకటరెడ్డి సహకారంతో దశలవారీగా అభివృద్ధి కార్యక్రమాలు చేపడతానని తెలిపారు, ఆదిభట్ల కొంగర రోడ్డు మార్గంలో భువనగిరి పార్లమెంట్ సభ్యులు లికోమటిరెడ్డి వెంకటరెడ్డి సహకారంతో బ్రిడ్జి పనులు బీటి రోడ్డు పనులు జరుగుతున్నాయని తెలిపారు , ఈ సందర్భంగా ఆదిభట్ల ప్రజలు అభివృద్ధికి కృషి చేస్తున్న నిరంజన్ రెడ్డి కి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు, ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ కొత్త ఆర్థిక ప్రవీణ్ గౌడ్, గ్రామ పెద్దలు పల్లె సాయిబాబా గౌడ్ , గుడి దేవుని రఘువీర్ గౌడ్, పల్లె రజినీకాంత్ గౌడ్, పెద్ద కురుమ శ్రీశైలం , పిఎసిఎస్ డైరెక్టర్ పల్లె శ్రీకాంత్ గౌడ్, మాజీ సర్పంచ్ భూపతి గళ్ళ రాజు, ఆదిభట్ల మున్సిపాలిటీ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## పోడు భూముల పంపిణీలో మాకు న్యాయం చేయండి

**జిల్లా అధికారులకు లింగాపూర్ గ్రామస్తుల విజ్ఞప్తి**



బెల్లంపల్లి నవంబర్ 1 ప్రజా పాలన ప్రతినిధి: ఇటీవల ప్రభుత్వం చేపట్టిన పోడు భూముల పంపిణీ సర్వేలో భాగంగా మంచిర్యాల జిల్లా బెల్లంపల్లి మండలం లింగాపూర్ గ్రామస్తులకు అన్యాయం జరిగిందని, వెంటనే జిల్లా అధికారులు కల్పించుకొని నిష్పక్షపాతంగా విచారణ జరిపి న్యాయం చేకూర్చాలని గ్రామ పోడు రైతులు డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా మంగళవారం బెల్లంపల్లి పట్టణంలోని బాబు క్యాంప్ ప్రెస్ క్లబ్లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడారు, లింగాపూర్ గ్రామంలో 100 మంది భూమిలేని రైతులు 2003 సంవత్సరం నుండి ప్రభుత్వ పోడు భూమిలో సేద్యం చేస్తూ పంటలు పండించుకుంటూ జీవనోపాధి గడుపుతున్నామని, ఇలాంటి పరిస్థితుల్లో ఆట విశాఖ అధికారులు పంటలను తొలగించి మొక్కలు నాటారని, ఇటీవల పోడు భూముల భూ సర్వే నిర్వహించి 30 మందికి మాత్రమే భూ పంపిణీ చేశారని, భూమిలేని నిరుపేదలైన మిగతా 70 మందికి పైగా పోడు సేద్యం చేసుకుంటున్న రైతులకు భూమిని కేటాయించకుండా అన్యాయం చేశారని, జిల్లా అధికారులు కల్పించుకొని గత 20 సంవత్సరాలుగా పోడు సేద్యం చేసుకుంటున్న భూములను ఎవరియి వారికి అప్పగించి న్యాయం చేయాలని లింగాపూర్ గ్రామ పోడు రైతులు విజ్ఞప్తి చేశారు. ఆటవిశాఖ అధికారులు స్థానిక సర్పంచులు, అధికారులు రాజకీయ నాయకుల ఒత్తిడితో, వారికి గిట్టని వారికి భూ పంపిణీ చేయకుండా అడ్డుపడుతున్నారని, జిల్లా అధికారులు ఎవరి మాటలు వినకుండా నిష్పక్షపాతంగా విచారణ జరిపించి మిగతా డెబ్బై మందికి పైగా పోడు వ్యవసాయం చేసుకుంటున్న రైతులకు భూ పంపిణీ చేసి ఆదుకోవాలని వారు విజ్ఞప్తి చేశారు.

## వ్యవసాయ కార్మిక సంఘం మండలస్థాయి సమావేశం



శంకరపట్నం నవంబర్ 01 ప్రజాపాలన ప్రతినిధి:ఈ రోజు రోజున శంకరపట్నం మండల కేంద్రంలోని మార్కెట్ యార్డ్ లో వ్యవసాయ కార్మిక సంఘం మండల ప్రధాన కార్యదర్శి యుగేందర్ అధ్యక్షతన మండల స్థాయి ముఖ్య కార్యకర్తల సమావేశం జరిగింది ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి వడ్ల రాజు హాజరై కేంద్ర ప్రభుత్వం వచ్చి ఎనిమిది సంవత్సరాలు అవుతున్న చాప కింద నీరు లాగానే సాగుతున్నది గ్రామీణ ఉపాధి హామీ పథకం నీ నిర్వర్యం చేస్తున్నది అని ఈరోజుల్లోని మార్కెట్ ధరలకు అనుగుణంగా రోజు కూలి 600 రూపాయలు 200 రోజులు పని దినాలు కల్పించాలని పని ప్రదేశాలలో త్రాగు నీరు, టెంటు మెడికల్ కిట్లు సదుపాయాలు కల్పించాలని కార్మికులకు చెల్లించాల్సిన పాత బకాయిలు ఇవ్వాలని లేదంటే రాబోయే రోజుల్లో పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమం చేపడతామని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారుఅదేవిధంగా మండల నూతన కమిటీ ఎన్నుకున్నారు. ఈ కమిటీ లోమండల అధ్యక్షులుగా తాళ్ల పెల్లి కుమార్,ప్రధాన కార్యదర్శిగా మైదంశెట్టి యుగంధర్,ఉప అధ్యక్షులుగా దేవనూరి కొమురయ్య,సహాయ కార్యదర్శిగా రెడ్డి సంపత్, కోశాధికారి నవీన్ల తిరుపతి మరియుపదిమంది కమిటీ సభ్యులతో మండల కమిటీ ఎన్నుకోవడం జరిగింది. ఈ కార్యక్రమమో లో కార్మికులు రైతులు తధితరులు పాలుగొన్నారు



**హైదరాబాద్ 01 నవంబర్ ప్రజాపాలన: భారత్ జోడో యాత్ర సందర్భంగా నెక్లెస్ రోడ్డులో జరిగే సభకు ఆలేరు నియోజకవర్గం నుంచి హాజరైన నాయకులు. మంగళవారం నాడు నెక్లెస్ రోడ్డులో జరిగే సభకు ఆలేరు నియోజకవర్గం నుండి నియోజకవర్గం ఇంచార్జి (మాజీ) నీలం వెంకటస్వామి, కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు అభిమానులు పెద్ద ఎత్తున హైదరాబాద్ కు తరలి వచ్చారు.**

## ఉద్యోగికి పదవి విరమణ సహజం



బెల్లంపల్లి నవంబర్ 1 ప్రజా పాలన ప్రతినిధి: ఉద్యోగం చేసే ప్రతి వ్యక్తికి పదవి విరమణ అనేది సహజమని, దానికి బాధపడాల్సిన అవసరం లేదని బెల్లంపల్లి ఏరియా ఆసుపత్రి డిప్యూటీ మెడికల్ సూపరిన్ టెన్డెంట్ డాక్టర్, శౌరీ అన్నారు. సోమవారం సింగరేణి ఏరియా ఆసుపత్రిలో పనిచేసి పదవి విరమణ పొందిన సురేష్ పాల్, విజయ్ కుమార్, దంపతులను ఘనంగా సన్మానించారు, ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పదవిలో ఉండగా ఎలా ఉన్నామో, పదవి విరమణ అనంతరం కూడా డిగ్నిటీగా, సుఖ సంతోషాలతో, కుటుంబ సభ్యులతో ఆనందంగా గడపాలని, ప్రతి పైసాను పొదుపుగా వాడుకుంటూ జీవించాలని, ఉద్యోగం చేసే ప్రతి వ్యక్తికి పదవి విరమణ అనేది సహజమని అన్నారు. అనంతరం సింగరేణి సంస్థ ద్వారా వచ్చే బహుమతులను అందించారు. ఈ కార్యక్రమంలో సీనియర్ డాక్టర్ రాధాకృష్ణ,ఫిట్ కార్యదర్శి అనుముల సత్యనారాయణ, మాట్రిన్ విజయలక్ష్మి,దాసరి అరుణాసుందరి, నర్సింగ్ సిబ్బంది, ఫార్మసిస్టులు, క్లర్కులు, వార్డ్ అసిస్టెంట్లు, సానిటరీ సిబ్బంది, జనరల్ మజ్దూర్లు, అంబులెన్స్ డ్రైవర్లు, హాజరై వారికి వీడ్కోలు పలికారు.

## చెన్నారెడ్డి గ్రామంలో సమస్యల పైనగ్రామ సెక్రెటరీకి సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో మెమొరండం అందజేత



ఇబ్రహీంపట్నం నవంబర్ తేదీ 1ప్రజాపాలన ప్రతినిధిచెన్నారెడ్డి గూడ గ్రామంలో ఉన్న స్థానిక సమస్యలు పెన్షన్, రేషన్ కార్డు, వీధి దీపాలు, డ్రైనేజీ, ఇండ్ల స్థలాల సమస్యలు గ్రామం లో ఉన్నవి. వీటితో గ్రామ ప్రజలు చాలా ఇబందులు ఎదుర్కొంటున్నారు. కావున గ్రామంలో ఉన్న స్థానిక సమస్యలు వెంటనే పరిష్కరించాలని సిపిఎం చెన్నారెడ్డి గూడ గ్రామ కమిటీ ఆధ్వర్యంలో గ్రామ పంచాయతీ కార్యదర్శి గారికి వినతిపత్రం ఇవ్వండి జరిగింది. ఈ కార్యక్రమంలో మండల కమిటీ సభ్యులు పగడాల వెంకటేష్గారు, ఆర్ స్వామి గ్రామ కార్యదర్శి బాణావత్ శ్రీను శాఖ కార్యదర్శులు బెల్లి పాండు, ప్రహ్లాద్ మరియు గ్రామ నాయకులు %ఎష్ట్ర% పరమేష్, పి. ప్రవీణ్, ఆర్ వినోద్ %ఎ% మంగుత మరియు తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వం ధాన్యం కొనుగోలు కేంద్రాలు వెంటనే ఏర్పాటు చేయాలి: టీటీడీపీ నియోజకవర్గ ఇన్చార్జి చింతకింది చక్రపాణి





ఇబ్రహీంపట్నం నవంబర్ తేదీ 1ప్రజాపాలన ప్రతినిధిమెట్రో న్యూస్,ఇబ్రహీంపట్నం:ఇప్పటికే పంట కోతలు పూర్తయి ధాన్యం రోడ్లపైనే ఉందని రైతులు నష్టపోకుండా ప్రభుత్వం వెంటనే ధాన్యం కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయాలని టీటీడీపి నియోజకవర్గ ఇంచార్జి చింతకింది చక్రపాణి డిమాండ్ చేశారు. నియోజవర్గ కేంద్రంలోని ఇబ్రహీంపట్నంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో టీటీడీపి నియోజకవర్గ ఇంచార్జ్ చింతకింది చక్రపాణి మాట్లాడుతూ రైతులను ప్రభుత్వం పట్టించుకోకపోవడం చాలా అమానుషమని, ఇప్పటికే నియోజకవర్గంలో అన్ని ప్రాంతాలలో వరి పంట కోతలు రైతులు పూర్తి చేశారని, అయినా కానీ ప్రభుత్వం రైతులకు ధాన్యానికి బస్తాలు ఇవ్వకపోవడం,కొనుగోలు సెంటర్లు ఏర్పాటు చేయకపోవడంతో రోడ్లపైనే ధాన్యాన్ని ఉంచి రైతుల దిక్కుతోచని స్థితిలో ఉన్నారన్నారు. దీనికి తోడు ఈ అకాల వర్షాలతో అనేక ప్రాంతాల్లో ధాన్యం పూర్తిగా తడిసి ముద్దయిందని, వెంటనే ప్రభుత్వం ప్రత్యేక చొరవ చూపి రైతులకు గిట్టుబాటు ధర ఇచ్చి పూర్తి ధాన్యాన్ని కొనాలని, ప్రతి ప్రాంతంలో కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయాలని ఆయన డిమాండ్ చేశారు.రైతులకు పంట చేతికోచ్చేటప్పటికి వర్షాలు పడడంతో రైతులు పూర్తిగా నష్టపోయారని వెంటనే ప్రభుత్వం నష్టపరిహారం చెల్లించాలన్నారు.



# నిజమైన 'కళ'కు సత్కారం..!



విశ్వ ఖ్యాత నట సార్వభౌమ స్వర్గీయ నందమూరి తారక రామారావు శత జయంతి ఉత్సవాల్లో భాగంగా సినీ రాజకీయ నేతలకు ప్రత్యేక సన్మాన కార్యక్రమం కొనసాగిస్తున్నారు. ఈ క్రమంలో ఎన్టీఆర్ తో దాదాపు 80 సినిమాల్లో నటించిన సీనియర్ నటి ఎల్. విజయలక్ష్మికి తెలుగు సినీ పరిశ్రమ సమక్షంలో ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో నందమూరి బాలకృష్ణ అటెండ్ అయ్యారు. శతపురుషుడి.. శతాబ్ధి పురస్కారం అందుకున్న ఎల్. విజయలక్ష్మి గారికి శిరస్సు వంచి నమస్కరిస్తున్నా. ఈ వేడుకకు హాజరైన వారందరికి ధన్యవాదాలు తెలుపుతున్నానని అన్నారు బాలకృష్ణ. ఎన్టీఆర్ శత జయంతి ఉత్సవాలను జరపాలని ఒక కమిటీ ఏర్పాటుచేసి తనని గౌరవ అధ్యక్షుడిగా ఉండమని చెప్పారు.. ఈ కార్యక్రమాన్ని ఇంత సక్సెస్ ఫుల్ గా ముందుకు కెళుతున్నవారికి తన కృతజ్ఞతలు తెలిపారు బాలకృష్ణ.ఎన్టీఆర్ శత జయంతి ఉత్సవాల్లో భాగంగా సినీ రాజకీయ నేతలను సత్కరించే కార్యక్రమం కొనసాగుతుంది. ఈ క్రమంలో ఎన్టీఆర్ ఎన్నో సినిమాల్లో నటించిన వెటరన్ యాక్ట్రెస్ ఎల్. విజయలక్ష్మి ని ఈ కార్యక్రమానికి ఆహ్వానించి సన్మానించారు. నాన్న గారి మీద ఉన్న గౌరవంతో అమెరికా నుంచి వచ్చిన విజయలక్ష్మి గారికి హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపారు బాలకృష్ణ. విజయలక్ష్మి గారి గురించి చెబుతూ.. ఎర్నాకులంలో పుట్టి పెరిగిన విజయలక్ష్మి సంప్రదాయ నృత్యాన్ని నేర్చుకున్నారు. 1959 నుంచి 1969 వరకు 100కి పైన సినిమాలు చేసిన విలయలక్ష్మి గారు 80 కిపైగా నాన్న గారితో సినిమాలు చేశారు. నటనతో పాటుగా నాట్యం పట్ల ఆమెకి అంకిత భావం ఉంది.కొంతకాలం సినిమాల్లో రాణించిన ఆమె నాన్న గారి స్ఫూర్తితో ఉన్నత విద్య చదివారు. అమెరికా వెళ్లి అక్కడ మెట్రిక్యులేషన్ సీఏ చేసి వర్జీనియా యూనివర్సిటీలో ప్రొఫెసర్ గా చేస్తున్నారు. మహిళా సాధికారితకు ఆమె ప్రతికగా నిలుస్తూ భావితరాలకు విజయలక్ష్మి గారు ఆదర్శంగా నిలిచారని బాలకృష్ణ అన్నారు. ఎన్టీఆర్ శత జయంతి ఉత్సవాలను ఘనంగా నిర్వహిస్తున్న ప్రతి ఒక్కరికి నా అభినందనలు.. ఇలానే శత జయంతి ఉత్సవాలను ముందుకు తీసుకెళ్లాలని ఆశిస్తున్నా అంటూ బాలకృష్ణ అన్నారు.

## గాడ్ ఫాదర్ విలన్ 'ఫుల్ బాటిల్'




హీరోగా వరుస సినిమాలు చేస్తూ సినిమా సినిమాకి నటుడిగా మంచి గుర్తింపు దక్కించుకుంటున్న యంగ్ హీరో సత్యదేవ్. ఇటీవల ఈయన మెగాస్టార్ చిరంజీవి తో గాడ్ ఫాదర్ సినిమాలో నటించాడు. చిరంజీవి తో ఢీ కొట్టే సన్నివేశాల్లో సత్యదేవ్ నటించి మెప్పించాడు. అంతే కాకుండా బాలీవుడ్ లో కూడా స్టార్ హీరో సినిమాలో కీలక పాత్రలో సత్యదేవ్ నటించాడు.ఒక వైపు స్టార్ హీరోల సినిమాల్లో ముఖ్య పాత్రలను.. విలన్ రోల్స్ ను చేస్తూ ఉన్న సత్యదేవ్ మరో వైపు వరుసగా హీరోగా సినిమాలు చేస్తూనే ఉన్నాడు. ఈయన నటించిన గుర్తుందా శీతాకాలం సినిమా విడుదలకు సిద్ధం అవుతున్న విషయం తెల్సిందే. ఈ సమయంలోనే మరో సినిమాను సత్యదేవ్ ప్రకటించాడు.ఫుల్ బాటిల్ అనే విభిన్నమైన టైటిల్ తో సినిమా ను సత్యదేవ్ ప్రకటించాడు. సినిమాను ప్రకటించడం మాత్రమే కాకుండా టైటిల్ లోగోను కూడా సత్యదేవ్ విడుదల చేయడం జరిగింది.ఈ సినిమాకు శరణ్ కొప్పిశెట్టి దర్శకత్వం వహిస్తున్నాడు. విభిన్నమైన కాన్సెప్ట్ తో ఈ సినిమా ఉంటుందని యూనిట్ సభ్యులు చెబుతున్నారు.టైటిల్ లోగోను కూడా బాటిల్ రూపంలో చూపించడం తో ఇది ఆల్కహాల్ కి సంబంధించిన కథ అయ్యి ఉంటుందని అనిపిస్తుంది.అదే సమయంలో ఆటో లో ఇద్దరిని చూపించడం వల్ల ఇందులో అంతకు మించిన ఇంట్రెస్టింగ్ పాయింట్ ఏదో కూడా ఉండబోతుందని టైటిల్ లోగో ద్వారా చెప్పకనే చెప్పే ప్రయత్నం చేస్తున్నారు. మొత్తానికి సత్యదేవ్ మరో విభిన్నమైన సినిమా తో రాబోతున్నాడు అనిపిస్తుంది.

# అల్లు హీరోతో పోసాని.. మెగా ఫ్యాన్స్ అభ్యంతరం..!



గత కొంతకాలంగా మెగా మరియు అల్లు అభిమానుల మధ్య ఫ్యాన్ వార్స్ జరుగుతున్నాయి. సోషల్ మీడియాలో యాక్టీవ్ గా ఉండేవారికి ఈ విషయం స్పష్టంగా తెలుస్తుంది. ఒకప్పుడు అందరినీ మెగా ఫ్యాన్స్ గా పేర్కొంటుండగా.. ఇప్పుడు మెగా వెర్సెస్ అల్లు అభిమానులు అనుకునే విధంగా కొందరు నెట్టింట రచ్చ చేస్తున్నారు.ఓ సినిమా ఈవెంట్ లో 'చెప్పను బ్రదర్' అని అల్లు అర్జున్ అనడంపై మెగా అభిమానులు విరుచుకు పడిన సంగతి తెలిసిందే. దీనికి బన్నీ ఫ్యాన్స్ కూడా ధీటుగా బదులిచ్చారు. అప్పటి నుంచి ఏదొక విషయం మీద ఇరు వర్గాల మధ్య ఇంటర్నెట్ లో మాటల యుద్ధాలు జరుగుతూనే ఉన్నాయి. 'పుష్ప' విజయం తర్వాత మెగా ఫ్యాన్స్ అసోసియేషన్ సభ్యులు పరోక్షంగా బన్నీని ఉద్దేశిస్తూ అనుచిత వ్యాఖ్యలు చేయడం అప్పట్లో చర్చనీయాంశంగా మారింది. అయితే రెండు కుటుంబాలు పెరగడంతో ఇండస్ట్రీలో పోటీ ఎక్కువగా ఉందని.. ఇది ఆరోగ్యకరమైన పోటీ అని.. ఎవరికి వారు తమ గుర్తింపు తెచ్చుకోడానికి కష్టపడుతున్నారని అల్లు అరవింద్ ఇటీవల ఓ ఇంటర్వ్యూలో మెగా ఫ్యామిలీలో విబేధాలున్నాయనే రూమర్స్ ను ఖండించారు.అయినప్పటికీ సోషల్ మీడియాలో మెగా అల్లు ఫ్యాన్ వార్స్ కి ఫుల్ స్టాప్ పడలేదు. తరచుగా ఏదొక అంశం మీద గొడవ పడుతూ వస్తున్నారు. ఇప్పుడు లేటెస్టుగా 'ఊర్వశివో రాక్షసివోలో' సినిమా కారణంగా అల్లు హీరోలపై మెగా అభిమానుల నుండి ఫిర్యాదులు వచ్చే పరిస్థితి ఏర్పడింది.అల్లు శిరీష్ హీరోగా నటించిన ఊర్వశివో రాక్షసివోలో చిత్రం ఈ శుక్రవారం థియేటర్లలోకి రాబోతోంది. ఈ నేపథ్యంలో రీసెంట్ గా మేకర్స్ ట్రైలర్ ను ఆవిష్కరించారు. అయితే ఇందులో ఒక కీలక పాత్రలో దర్శక రచయిత నటుడు పోసాని కృష్ణమురళిని తీసుకోవడంపై మెగా ఫ్యాన్స్ లోని కొందరు అభ్యంతరం వ్యక్తం చేస్తున్నారు.పోసాని గతంలో పవన్ కళ్యాణ్ మరియు అతని కుటుంబంపై అభ్యంతరకరమైన రెచ్చగొట్టే పదజాలాన్ని ఉపయోగించిన సంగతి తెలిసిందే. తన సతీమణిపై పీకే ఫ్యాన్స్ అనభ్యకరంగా కామెంట్స్ చేస్తున్నారంటూ పోసాని ప్రెస్ మీట్ పెట్టి మరీ పవన్ పై అనుచిత వ్యాఖ్యలు చేసారు.పవన్ కళ్యాణ్ నుం దూషించిన పోసాని కృష్ణ మురళిని అల్లు శిరీష్ సినిమాలో ఎలా తీసుకున్నారని ఓ మెగాభిమాని ప్రశ్నించారు. పోసాని ని సినిమాలో భాగం చేసిందనుకు కొందరు మెగా ఫ్యాన్స్ బాధ పడి ఉండొచ్చు కానీ.. ఇక్కడ హీరో లేదా మేకర్స్ ను తప్పుబట్టాల్సిన అవసరం లేదు.

# 40 ఏళ్ళ తరువాత విడుదలకు సిద్ధమైన అక్కినేని సినిమా..!

లెజండరీ యాక్టర్ ఎవర్ గ్రీన్ అక్కినేని నాగేశ్వరరావు తెలుగు సినీ చరిత్రలో తనకంటూ ప్రత్యేకమైన పేజీని లిఖించుకున్నారు. కొన్ని దశాబ్దాల పాటు సినీ రంగానికి తన సేవలు అందించిన నటసామ్రాట్.. ఎన్నో సాంఘిక జానపద పౌరాణిక చారిత్రాత్మక చిత్రాల్లో నటించి ప్రేక్షకులను అలరించారు.చివరి రోజుల్లో 'అక్కినేని' ఫ్యామిలీకి చిరస్థాయిగా నిలిచిపోయే 'మనం' సినిమాలో నటించిన ఏఎన్నార్.. బెడ్ మీద ఉండే తన పాత్రకు డబ్బింగ్ చెప్పుకున్నారు. అయితే ఈ మరపురాని చిత్రం రిలీజ్ అవ్వడానికి నాలుగు నెలల ముందే దిగ్గజ నటుడు 90 ఏళ్ళ వయసులో ఈ లోకాన్ని విడిచిపోయారు.బాక్సాఫీస్ వద్ద ఘన విజయం సాధించిన 'మనం' మూవీ.. ఏఎన్నార్ నటించిన చివరి చిత్రంగా రికార్డుల్లో ఎక్కింది. అయితే దివంగత మహానటుడు నాగేశ్వరరావు నటించిన "ప్రతిబింబాలు" అనే సినిమా దాదాపు 40 ఏళ్ళ తర్వాత ఇప్పుడు థియేటర్లలో విడుదలకు నోచుకోవడంతో.. ఆయన స్క్రీన్ మీద కనిపించే చివరి చిత్రంగా రికార్డులకెక్కబోతోంది.ఏఎన్నార్ మరియు సహజనటి జయసుధ జంటగా నటించిన చిత్రం 'ప్రతిబింబాలు'. ఇందులో తులసి మరో కథానాయికగా నటించింది. 1982లోనే పూర్తయిన ఈ సినిమా అనివార్య కారణాల వల్ల అప్పట్లో విడుదల కాలేదు. ఆ తర్వాత చాలాసార్లు రిలీజ్ చేయడానికి ప్రయత్నించినా ఆర్థిక పరమైన లావాదేవీలు సెటిల్ అవ్వకపోవడంతో కుదర్లేదు.అయితే నలభై ఏళ్ళ తరువాత ఏఎన్నార్ సినిమా విడుదలకు సిద్ధమైంది. నవంబర్ 5వ తేదీన ప్రేక్షకుల ముందుకు తీసుకురావడానికి నిర్మాతలు సన్నాహాలు చేస్తున్నారు.



ప్రపంచ వ్యాప్తంగా 250 థియేటర్లలో రిలీజ్ అవుతుందని ఇటీవల ప్రకటించారు. ఈ నేపథ్యంలో మనం తర్వాత మనం అందరం చూడదగ్గ సినిమా అంటూ పోస్టర్స్ వేసి ప్రచారం చేస్తున్నారు.'ప్రతిబింబాలు' సినిమా పాతదే అయినా.. ఇప్పటి 4%ఖ% మరియు డీటీఎస్ టెక్నాలజీలోకి మార్చి విడుదల చేస్తున్నట్లు చిత్ర బృందం తెలిపింది. సెప్టెంబరు 20న అక్కినేని నాగేశ్వరరావు గారి జయంతిని పురస్కరించుకుని రిలీజ్ చేయాలని ప్లాన్ చేసినప్పటికీ.. ఇప్పుడు నవంబర్ లో ముహూర్తం కుదిరింది.ప్రముఖ దర్శకులు కేఎస్ ప్రకాష్ రావు మరియు సింగీతం శ్రీనివాసరావు దర్శకత్వంలో 'ప్రతిబింబాలు' సినిమా రూపొందింది. శ్రీ విష్ణుప్రియ కంబైన్స్ పతాకంపై సీనియర్ నిర్మాత జాగర్లమూడి రాధాకృష్ణ ఈ చిత్రాన్ని నిర్మించారు. చక్రవర్తి సంగీతం సమకూర్చగా.. వేటూరి సుందరరామ మూర్తి పాటలు రాసారు. ఆచార్య ఆత్రేయ మాటలు అందించారు.

# విలన్ పాత్రకు హీరోతో సంప్రదింపులు?



బ్యాక్ టు బ్యాక్ సక్సెస్ లతో దర్శకుడు లోకేష్ కనగరాజ్ పాన్ ఇండియా స్టార్ దర్శకుడిగా మారిపోయాడు. యూనివర్శిల్ స్టార్ కమల్ హాసన్ తో ఈయన తెరకెక్కించిన విక్రమ్ సినిమా ఎంతటి సంచలన విజయాన్ని సొంతం చేసుకుందో తెల్సిందే. రికార్డు స్థాయి కలెక్షన్స్ ను నమోదు చేసిన విక్రమ్ సినిమా తర్వాత దర్శకుడు లోకేష్ కనగరాజ్ చేస్తున్న సినిమా పై అంచనాలు భారీగా ఉన్నాయి.ఇప్పటికే విజయ్ హీరోగా లోకేష్ కనగరాజ్ సినిమా అధికారిక ప్రకటన వచ్చింది. వీరిద్దరి కాంబోలో గతంలో వచ్చిన మాస్టర్ ను మించిన మాస్ కమర్షియల్ ఎంటర్ టైనర్ గా ప్రస్తుతం చేస్తున్న సినిమా ఉంటుందని తమిళ మీడియా వర్గాల్లో చర్చ జరుగుతోంది. మాస్టర్ సినిమా లో విజయ్ సేతుపతిని విలన్ గా చూపించిన లోకేష్ కనగరాజ్ తాజా చిత్రం కోసం మరో హీరోను విలన్ పాత్రకు సంప్రదించాడట. తమిళ వర్గాల నుండి అందుతున్న సమాచారం ప్రకారం విజయ్ తో తాను తెరకెక్కించబోతున్న కొత్త సినిమా కోసం హీరో విశాల్ తో దర్శకుడు లోకేష్ కనగరాజ్ చర్చలు సంప్రదింపులు జరిపాడు అంటూ సమాచారం అందుతోంది. ఈ మధ్య కాలంలో సక్సెస్ ఫ్లాప్స్ తో సంబంధం లేకుండా వరుసగా విశాల్ సినిమాలు చేస్తూనే ఉన్నాడు. విభిన్నమైన పాత్రల్లో కనిపించడం విశాల్ కు చాలా ఆసక్తి.ఆ ఆసక్తితోనే లోకేష్ కనగరాజ్ దర్శకత్వంలో విజయ్ హీరోగా రూపొందబోతున్న సినిమాలో విలన్ పాత్రను చేసేందుకు ఓకే చెప్పాడనే వార్తలు వస్తున్నాయి. విలన్ గా ఓకే చెప్పడం వల్లే ఇటీవల దర్శకుడు లోకేష్ కనగరాజ్ వెళ్లి కథను చెప్పాడని తెలుస్తోంది. కథ విశాల్ కి ఓకే అయితే విలన్ పాత్రకు గ్రీన్ సిగ్నల్ ఇచ్చే అవకాశం ఉందని తమిళ సినీ వర్గాల్లో మాట్లాడుకుంటున్నారు.

# సంక్రాంతికి నిలవాలంటే ఈ స్టఫ్ సరిపోదు 'ఏజెంట్'



అఖిల్ అక్కినేని హీరోగా రూపొందిన ఏజెంట్ సినిమా ఇప్పటికే విడుదల అవ్వాల్సి ఉన్నా కూడా షూటింగ్ చాలా ఆలస్యం అయ్యింది. ముందుగా అనుకున్న బడ్జెట్ తో పోల్చితే ఏకంగా డబుల్ బడ్జెట్ ను దర్శకుడు సురేందర్ రెడ్డి ఖర్చు చేశాడనే వార్తలు వస్తున్నాయి. అనీల్ సుంకర నిర్మిస్తున్న ఈ సినిమా సంక్రాంతికి విడుదల కాబోతున్నట్లుగా అఫిషియల్ అనౌన్స్మెంట్ వచ్చింది.ఏజెంట్ సినిమా మాత్రవే కాకుండా సంక్రాంతికి 'వాల్తేరు వీరయ్య' మరియు 'వీరసింహారెడ్డి' సినిమాలు కూడా విడుదల కాబోతున్నాయి. ఆదిపురుష్ సినిమా కూడా సంక్రాంతి బరిలో నిలిచినప్పటికి ఇటీవలే ఆ సినిమా సంక్రాంతి పోరు నుండి తప్పుకున్నట్లుగా తెలుస్తోంది. ఆదిపురుష్ తప్పుకోవడం వల్లే ఏజెంట్ ను సంక్రాంతి బరిలో నిలిపేందుకు గాను ప్రయత్నాలు జరుగుతున్నాయి.అఖిల్ ఒక సాలిడ్ సక్సెస్ కోసం.. బ్లాక్ బస్టర్ మూవీ కోసం చాలా ఆసక్తిగా ఎదురు చూస్తున్నాడు. ఏజెంట్ తో ఆ విజయం దక్కుతుందా అంటే కచ్చితంగా దక్కుతుందనే నమ్మకంను సదరు చిత్ర యూనిట్ సభ్యులు వ్యక్తం చేస్తున్నారు. సినిమాలో ఎంత స్టఫ్ ఉన్నా కూడా ప్రమోషన్ అదే స్థాయిలో చేసి.. ప్రేక్షకుల ముందుకు తీసుకు రావాల్సి ఉంటుంది.ఏజెంట్ సినిమా యొక్క ప్రమోషన్ కార్యక్రమాలు పెద్దగా జరగడం లేదు అనేది కొందరి అభిప్రాయం. సంక్రాంతికి రాబోతున్న ఆ రెండు సినిమాలతో పోటీ పడాలంటే పబ్లిసిటీ పరంగా ఆ రెంటికంటే కూడా ముందు ఉండాలి అనేది విశ్లేషకుల అభిప్రాయం. కానీ ఇప్పటి వరకు ఏజెంట్ సినిమాపై జనాల్లో బజ్ క్రియేట్ చేయడం లో యూనిట్ సభ్యులు సఫలం కాలేక పోయారు.ఇప్పటికే విడుదల అయిన పబ్లిసిటీ స్టఫ్ తో సినిమా పై పెద్దగా అంచనాలు పెరగలేదు.. ఆసక్తి కూడా కలగలేదు. కనుక విడుదల తేదీ దగ్గర పడుతుంది కనుక ఏజెంట్ గురించి జనాల్లో చర్చ జరిగేలా చేయాలని.. అందుకు తగ్గట్లుగా పబ్లిసిటీ స్టఫ్ ని సోషల్ మీడియాలో వదలాలని విశ్లేషకులు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు. ఏజెంట్ భారీ బడ్జెట్ తో అయితే నిర్మిస్తున్నారు కానీ పబ్లిసిటీ విషయంలో కూడా అదే జోష్ చూపించడం లేదేమో అంటూ కొందరు అక్కినేని అభిమానులు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు. సినిమా విడుదల సమయంకు అయినా ఏజెంట్ యొక్క హడావుడి పీక్స్ కు చేరుతుందేమో చూడాలి.


స్నేహ మ్యూచువల్లీ ఎయిడెడ్ కో-ఆపరేటివ్ సొసైటి లిమిటెడ్

గత 20 సం॥లు గా సమాజ మార్పుకోసం కంపెనీకి వచ్చే లాభాలను పేదప్రజల కనీస అవసరాల కోసం ఖర్చు చేస్తూ సోషల్ ఇంజనీరింగ్ చేస్తున్నాం.

SCHEDULE OF INTEREST RATES ON FIXED & R.D. ACCOUNTS

| Term | General | Senior Citizens |
| --- | --- | --- |
| 180 Days - 1 Year | 7% | 7.5% |
| 1 Year - 2 Years | 8% | 8.5% |
| 2 Years - 3 Years | 9% | 9.5% |
| 3 Years - 5 Years | 10% | 10.5% |
| Above 5 Years | 11% | 11.5% |
| Savings Bank A/c | 5% | 5% |
| Recurring Deposit | 6% | 6.5% |

J.B. RAJU, IIS, vrs
Ambassador
Dr. B.M. Vinod Kumar IFS Retd
Nerella Koteswara Rao DGM vrs BSNL
Dr. Guduri Seethamaha Lakshmi
M. Padma Sarma D.E. vrs BSNL
G. Kenny Bob

Dr. N. Venkateswarlu
Principal Retd, Govt. Dental College
P.M. Raju. Chief Engineer, Retd
A. Punna Rao
Chief Manager, Retd, Canara Bank
Arepally Rajendar DGM vrs, NTPC
S. Rama Krishna

Chairman : Dr. K. Siva Bhagya Rao, IRS vrs

CONTACT :
Hyderabad 76600 27682, 7842106355
Visakhapatnam 0891-2791205, 9246663046, 7660027696, 7660027664
Vijayawada 76600 27670, 900062111
Tirupathi 94400 77239
Bapatla 94403 20562
Ponnur 99089 91763
Cherukupalli 79958 56068
Karlapalem 76600 27676

H.No. 6-29/3/12, 3rd Floor, Daulat Plaza, Lakdikapul, Hyderabad - 500 004
E-mail : snehamacsltd@gmail.com


Printed, Published & Owned by : Sajja Dhananjaya Sarath, Printed at : Apsara Printing Works, 3-2-814, Near Manjeera Lodge, Chappal Bazar, Hyderabad - 27, Published at : 6-2-29/3/13, 3rd Floor (Part 'A'), Doulat Plaza, Lakdikapul, Khairatabad Main Road, Hyderabad - 4. Editor : Sajja Dhananjaya Sarath, RNI: TELTEL / 2017 / 73383, email:editor.prajapalana@gmail.com,prajapalana2017@gmail.com Phone:040-23233989